
# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, నవంబర్ 24, మేజర్‌న్యూస్**

నర్సీపట్నం నియోజకవర్గంలో అనారోగ్యానికి గురైన బాధితులకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను నర్సీపట్నం స్పీకర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు లబ్ధిదారులకు అందజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం ఐదు నెలల కాలంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మిగతా 2లో



నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
సోమవారం
25-11-2024
పేజీలు 5
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం




# విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రం దూకుడు

## జోన్ కార్యాలయం నిర్మాణానికి టెండర్ల ఆహ్వానం

## టెండర్లకు తుది గడువు 27వ తేదీగా నిర్ణయం

## కార్యాలయం శంకుస్థాపనకు జోరుగా ఏర్పాట్లు

**విశాఖపట్నం, నవంబర్ 24, మేజర్‌న్యూస్**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఏపీలో అనేక కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులను పరుగులు పెట్టిస్తోంది. ఇక కేంద్రం కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై ఫోకస్ చేస్తూ శరవేగంగా నిర్ణయాలు తీసుకుంటూ చంద్రబాబు ప్రభుత్వానికి అండగా నిలుస్తూ ఏపీని ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తుంది. ఇందులో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పేర్కొన్న విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు హామీకి కీలక అడుగు పడింది.

**మొదలైన రైల్వే జోనల్ కార్యాలయం టెండర్ ప్రక్రియ**

రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్ళు దాటినా కూడా ఇప్పటివరకు రైల్వే జోన్ ఏర్పాటు కాలేదు. అయితే తాజాగా విశాఖ రైల్వే జోన్ ఏర్పాటులో కీలక ముందడుగు పడింది. ఇది విశాఖపట్నం సంతోషానికి కారణంగా మారింది. విశాఖపట్నంలో జోనల్ కార్యాలయం నిర్మాణానికి రైల్వే శాఖ టెండర్ ప్రక్రియను ప్రారంభించింది.

**త్వరలో ప్రధాని మోడీ పర్యటన**

భారత ప్రధాని నరేంద్ర మోడీ నవంబర్ 29న విశాఖలో పర్యటించనున్న నేపథ్యంలో విశాఖ రైల్వే జోన్ 2కు ఆయన శంకుస్థాపన చేయనున్నారని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే రైల్వే జోన్ కార్యాలయ నిర్మాణా నికి టెండర్ల ప్రక్రియను ప్రారంభించారు. మొత్తం తొమ్మిది అంతస్తులు, రెండు సెల్లార్ పార్కింగ్ ఫ్లోర్లతో కలిపి 11 అంతస్తుల భవన నిర్మాణానికి టెండర్లను ఆహ్వానించింది.

**భూసేకరణ చేసి రైల్వేకు అప్పగించిన చంద్రబాబు సర్కార్**

ఆగస్టు నెలలో చినగదిలి మండలం ముడుసర్లోవ గ్రామంలోని సర్వే నెంబర్లు 57, 58, 59/1, 61/1, 62, 63, 64, 65లో దాదాపు 53 ఎకరాల భూమిని సేకరించింది ఏపీ ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆ 53 ఎకరాల భూమిని రైల్వే శాఖకు అప్పగించగా జోన్ కార్యాలయ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియను మొదలుపెట్టారు.

**రూ.149.16 కోట్ల అంచనా వ్యయంతో జోన్ కార్యాలయ నిర్మాణం**

మొత్తం 149.16కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించాలని నిర్ణయించారు. డిసెంబర్ 27వ తేదీలోపు ఆసక్తి ఉన్న కాంట్రాక్టర్లు టెండర్లను దాఖలు చేయాలని రైల్వేశాఖ ఇప్పటికే ప్రకటించింది. అంతేకాదు టెండర్లు దక్కించుకున్న సంస్థ రెండు సంవత్సరాలలో నిర్మాణం పూర్తి చేయాలని కూడా పేర్కొంది. ప్రధాని మోడీ నవంబర్ 29న విశాఖకు వేదికగా రైల్వే జోన్‌టూకు శంకుస్థాపన చేయడంతో పనులను పరుగులు పెట్టించాలని రైల్వే శాఖ భావిస్తుంది.

## 'గ్రేటర్' జోన్ 2 పరిధి మిథిలాపురీ వుడా కాలనీలో

# బిల్డర్ బరి తెగింపు

### రెసిడెన్షియల్ ముసుగులో కమర్షియల్ కంత్రీ వేషాలు
### తీసుకున్న ప్లాన్ ఒకటి... నిర్మాణం చేసింది మరొకటి
### పట్టించుకోని 'గ్రేటర్' జోన్ -2 టౌన్ ప్లానింగ్ యంత్రాంగం



**(మేజర్‌న్యూస్-విశాఖపట్నం)**

'గ్రేటర్' జోన్ 2 పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు పెరిగింది. కొందరు బిల్డర్లు మాత్రం బరితెగిస్తున్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనల మేర నిర్మాణాలు జరపకుండా... నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ తమకునచ్చి నట్లు నిర్మాణాలు సాగిస్తున్నట్టు తెలుస్తోంది. నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను నియంత్రించాల్సిన టౌన్ ప్లానింగ్ యంత్రాంగం చోద్యం చూస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలను నియంత్రించకుండా... బిల్డర్లను ప్రోత్సహించేందుకు.. వారి తొత్తులుగా మారుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జీవీఎంసీ జోన్ 2 పరిధిలోని మిథిలాపురీ వుడా కాలనీలో ఓ బిల్డర్ భవన నిర్మాణానికి తీసుకున్న ప్లాన్ ఒకటి కాగా... ఆ ప్లాన్ ప్రకారంగా నిర్మించకుండా మరో విధంగా నిర్మించేశారు. రెసిడెన్షియల్ ముసుగులో కమర్షియల్ వేషాలు వేస్తూ... ఒకే భవనానికి రెండు చోట్ల లిఫ్ట్‌లను మిగతా 2లో

# అక్రమంగా షెడ్డు నిర్మాణం

### మద్యం దుకాణం ఏర్పాటు కోసం నిర్మాణమట
### చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది





**(మేజర్‌న్యూస్-విశాఖపట్నం)**

'గ్రేటర్' జోన్ 2, మిథిలాపురీ వుడా కాలనీలోని అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ సిబ్బంది ప్రోత్సహిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎటువంటి అనుమ తులు లేకుండా మద్యం దుకాణం కోసం అక్రమ నిర్మాణదారుడు భారీ షెడ్డును నిర్మించినా... ముడుపుల మత్తులో జోగుతున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది తమకేమీ పట్టనట్లు మౌనం పాటిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేదోడు చిన్నపాటి నిర్మాణం చేపడితేనే.. ఆ పేదోడ్ని వేధింపులకు గురిచేసే టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఈ అక్రమ షెడ్డు నిర్మాణం కనిపించలేదట. మరోపక్క పరిసర ప్రాంతాల్లో కూడా అక్రమ కట్టడాల జోరు పెరిగినా... టౌన్ ప్లానింగ్ సిబ్బంది మాత్రం కాసులు కక్కుర్తితో ఇటువంటి అక్రమ నిర్మాణాలను పట్టించుకోవడం లేదనే మిగతా 2లో

# 29న విశాఖలో ప్రధాన మోదీ పర్యటన

### సభ ఏర్పాట్లు, రోడ్ షో నిర్వహణ తదితర అంశాలపై
### ప్రజాప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష




**విశాఖపట్నం, నవంబర్ 24, మేజర్‌న్యూస్**

ఈ నెల 29వ తేదీన దేశ ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన దాదాపు ఖరారైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రోడ్ షో నిర్వహణ, ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో సభ నిర్వహణ, ప్రజల సీటింగ్ ఏర్పాట్లు, రవాణా సదుపాయం తదితర అంశాలపై విశాఖపట్నం ఎంపీ ఎం. శ్రీభరత్, పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు, అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చే వీఐపీల రాక, ప్రధాన మంత్రికి స్వాగతం ఏర్పాట్లు, రోడ్ షో, ప్రజలకు తాగునీరు, ఆహారం, ఇతర కనీస వసతుల కల్పన తదితర అంశాలపై ప్రజా ప్రతినిధులు, అధికారులు సలహాలు, సూచనలు అందజేశారు. ప్రధాన మంత్రి పర్యటనకు సంబంధించిన అంశాలపై ముందుగా జిల్లా కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర గవర్నర్, ఉప ముఖ్యమంత్రి వస్తున్నారు కావున వారు ఉండేందుకు బస ఏర్పాట్లపై చేపట్టబోతున్న ప్రాథమిక చర్యలను మిగతా 2లో

# విద్యార్థులకు హాల్ టిక్కెట్లు నిరాకరించొద్దు

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, నవంబర్ 24 , మేజర్ న్యూస్:**

ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యల కారణంగా ఏ విద్యార్థికి హాల్ టిక్కెట్లు నిరాకరించడం, తరగతులకు లేదా ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాకుండా నిరోధిం చడం చేయరాదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. జిల్లాలో ఏ కళాశాలలలో అయినా పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ జరగలేదనే కారణముతో విద్యార్థులకు హాల్ టిక్కెట్లు నిరాకరించడం, తరగతు లకు లేదా ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాకుండా నిరోధిస్తే సంబంధిత కళాశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల మిగతా 2లో

# అరకులోయలో కిడారి, సివేరిలకు భారీగా ఊరేగింపు




**అరకులోయ, నవంబర్ 24, మేజర్‌న్యూస్:**

అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం రీజనల్ చైర్మన్ సివేరి.దొన్నుదొరలను ఆదివారం ఊరేగించారు. చైర్మన్ పదవులు వరించిన తర్వాత మొట్ట మొదటిసారిగా అరకులోయకు విచ్చేసిన ఈ గిరిజన నాయకులిద్దరికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జిసిసి, ఏపీఎస్ఆర్టీసీ సిబ్బంది, గిరిజన ఉద్యోగులు, గిరిజనులు కలిసి ఘనంగా స్వాగతం పలికారు. నియోజకవర్గం పరిధిలోని డుంబ్రిగుడ మండలం, అరుకు గ్రామ సమీపంలోని జైపూర్ జంక్షన్ నుంచి అరకు, ఎండపల్లి వలస మీదుగా అరకులోయ పర్యాటకశాఖ అతిథి గృహం వరకు ఇద్దరు గిరిజన నేతలను ఊరేగించారు. డప్పు వాయిద్యాలతో, బాణసంచ కాలుస్తూ, దింసా నృత్యం చేస్తూ,పూల వర్షం కురిపిస్తూ నినాదా లతో భారీగా ఊరేగించి తమ అభిమా నాన్ని చాటుకున్నారు. ఉద్యో గులు, టిడిపి నేతలు, కార్యకర్తలు,జిసిసి సిబ్బంది చైర్మన్ లకు సాలువాలతో సత్కరించారు. నాయకుల్ని స్వాగతం పలికేందుకు అనేక గ్రామాల నుంచి గిరిజనులు తరలివచ్చారు. ఇక్కడ భారీగా ఊరేగిం పు చేపట్టడంతో వాహనాల రాకపోకల కు కొద్దిసేపు అంతరాయం కలిగింది. ఏది ఏమైనప్ప టికీ అరకులోయ ఆదివారం పసుపు మయమైంది. పసుపు రంగు పార్టీ జెండాలు, పసుపు బ్యానర్లు, నాయకులు, కార్యకర్తల పసుపు రంగు దుస్తులతో అరకులోయ పసుపుమయమైందని చెప్పకు తప్పదు.

# రూ.30 కోట్ల విలువైన సర్కారు భూమికి ఎసరు!

**గాజువాక, సబ్బవరం మండలాల సరిహద్దులోని ప్రభుత్వ స్థలం కబ్జా -హెచ్చరిక బోర్డులు మాయం చేసి రక్షణ గోడ నిర్మాణం -కళ్లకు గంతలు కట్టుకున్న రెవెన్యూ యంత్రాంగం -గత కలెక్టర్ ఆదేశాలతో ప్రహరీ కూల్చివేత.. నేడు అధికారుల సహకారంతోనే ప్రహరీ నిర్మాణం -కబ్జాదారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలంటున్న ప్రజానీకం**



2లో

## 29న విశాఖలో ప్రధాన మోదీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. గవర్నర్ నోవాటెల్, ముఖ్యమంత్రి పోర్టు గెస్ట్‌హౌస్‌లో ఉండేందుకు ప్రాథమి కంగా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 29వ తేదీ సాయంత్రం ప్రధాన మంత్రి ఐఎన్ఎస్ దేగాకు చేరు కొని అక్కడ నుంచి రోడ్డు మార్గం లేదా వాయు మార్గం ద్వారా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానానికి చేరుకుం టారని, అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారని వివరించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, పూర్తైన ప్రాజెక్టుల ప్రారంభో త్సవాలు ఉంటాయని తెలిపారు. ఎయిర్ పోర్టు నుంచి రోడ్డు మార్గం ద్వారా వచ్చినట్లయితే టైకూన్ జంక్షన్ నుంచి ఎస్పీ బంగ్లా వరకు ప్రధాని రోడ్ షో ఉండొచ్చని పేర్కొన్నారు. దీనికి సంబంధించి ప్రాథమికంగా జిల్లా యంత్రాంగం నుంచి చర్యలు చేపడతున్నట్లు ప్రజా ప్రతినిధులకు వివరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సహకారం అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**ప్రధాని పర్యటన షెడ్యూల్, కార్యక్రమాల నిర్వహణ**

ప్రాథమిక షెడ్యూల్ ప్రకారం విశాఖపట్టణం ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించే బహిరంగ సభ, రోడ్ షో పర్యటన సందర్భంగా ఈ నెల 29వ తేదీ సాయంత్రం 3.40 గంటలకు వాయు మార్గం ద్వారా ఐఎన్ఎస్ దేగాకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా కాన్వెంట్ జంక్షన్, రైల్వే స్టేషన్, సంపత్ వినాయక్ టెంపుల్, టైకూన్, సిరిపురం జంక్షన్ మీదుగా ఎస్పీ బంగ్లా రోడ్డు నుంచి ప్రధాన వేదిక వద్దకు 4.40 గంటలకు వస్తారు. ఈ క్రమంలో టైకూన్ జంక్షన్ నుంచి ఎస్పీ బంగ్లా వరకు 500 మీటర్ల మేర రోడ్ షో నిర్వహిస్తారు. ప్రజలకు అభివాదం చేసుకుంటూ ప్రధాని బహిరంగ సభకు చేరుకుంటారు. అక్కడ నిర్దేశించి కార్యక్రమంలో 4.45 నుంచి 5.00 గంటల వరకు రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులతో కలిసి వివిధ ప్రాజెక్టులకు శంకుస్థా పనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రసంగాల అనంతరం 5.25 నుంచి 5.43 గంటలకు ప్రధాన మంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడ తారు. తదుపరి 5.45 గంటలకు సభా వేదిక నుంచి ఎయి ర్ పోర్టుకు తిరుగుపయనమవుతారు. పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవోలు పి. శ్రీలేఖ, సంగీత్ మాధుర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు హాల్ టిక్కెట్లు నిరాకరించొద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఫీజు చెల్లించక పోవడం వల్ల కొంతమంది పోస్ట్ మెట్రిక్ కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇవ్వకపో వడం, వారిని పరీక్షలను రాయనీకపోవడం జరుగు తోందని తమ దృష్టికి వచ్చిందన్నారు. కోర్స్ పూర్తయిన విద్యార్థుల సర్టిఫికెట్లను వారికి ఇవ్వకుం డా అట్టి పెట్టుకోవడం చేయకూడదని ప్రభుత్వం మార్గదర్శకాలు ఇచ్చిందని, ఎవరైనా కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థుల సర్టిఫికెట్లను హెూల్డ్ చేయడం చేస్తే సంబంధిత కళాశాలను బ్లాక్ లిస్టులో పెట్టడం, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఫీజును కళాశాలల అకౌంట్లలోకి జమ చేయడం జరుగుతుందని ప్రకటించుటము జరిగిందని, కళాశాలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందన్నారు. ఏ కళాశాలలోనూ విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులు పెట్టరాదని సూచించారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

(మొదటి పేజీ తరువాయి)

చొరవతో నియోజకవర్గంలో ఇప్పటివరకు 11 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందించారు. తాజాగా ఆదివారం నర్సీపట్నం మున్సిపాలిటీ లోని 1వ వార్డుకు చెందిన పంచాడ సుధాకర్ కు రూ.2,50,869, 10వ వార్డుకు చెందిన శ్రీనివాస్ కు రూ.1,35,343, బలిఘట్టం ప్రాంతానికి చెందిన అడ్డాల లోవరాజుకు రూ. 1,49,538, మాకవరపాలెం మండలం మల్లవరం గ్రామానికి చెందిన తమరాన వంశీ కి రూ.1,43,013, అదే మండలం తూటిపాల గ్రామానికి చెందిన గనిశెట్టి హేమాన్య కు రూ.1 లక్ష 50 వేల సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, కుటుంబంలోని ఒకరు అనారోగ్యానికి గురైతే, మొత్తం కుటుంబం పై ఆ ప్రభావం చూపుతుందన్నారు. అంతేకాక ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటా రన్నారు. సీఎం సహాయనిధి ఆర్థిక సాయం వారికి త్వరగా ఆరోగ్యం తిరిగి పొందేందుకు, కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించేందుకు ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ గుడివాడ రాజుల నాయుడు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రూ.30 కోట్ల విలువైన సర్కారు భూమికి ఎసరు!

గాజువాక, నవంబర్ 24, మేజర్‌న్యూస్

గాజువాక నియోజకవర్గంలో రోజురోజుకి భూ కబ్జా దారులు రెచ్చిపోతున్నారు. రోజుకి ఏదో మూలన కోట్ల రూపాయల ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయి. అడ్డుకోవాల్సి అధికారులకు రాజకీయ రాబంధులు తలనొప్పిగా మారారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ స్థలాలు ఎన్నో కబ్జాలకు గురయ్యాయని ప్రస్తుత కూటమి ప్రభుత్వం అప్పటి ప్రతిపక్షంలో గోల చేసినా సంగతి అందరికీ తెలిసిందే. స్మశానవాటికలు, గెడ్డలు ఇలా అన్ని అన్యా క్రాంతమయ్యాయని గగ్గోలు పెట్టినా ఆక్రమణలు ఆగలేదనేది జగమెరిగిన సత్యం.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అవినీతి అక్రమాలకు తోవలేదంటూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రతీ ఎమ్మెల్యేకు, ప్రతీ కార్యకర్తలకు హెచ్చరికలు జారీ చేసి క్రమశిక్షణతో ఉండకపోతే పార్టీ నుంచి సస్పెండ్ చేయడానికి కూడా వెనుకాడమని ఒక సందర్భంలో ఇద్దరు ఎమ్మెల్యేకు చెప్పిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే వారి మాటలు పెడ చెవిన పెట్టారా లేదా తెలియదనుకున్నారో ఏమో గానీ దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే చందాన పార్టీ అధికారంలో వుండగానే నాలుగు పనులు పూర్తి చేసుకోని కోట్లు సంపాదించాలని కొందరు నాయకులు ప్రణాళికలు రూపొందించుకుం టున్నారు. వివరాల్లోకి వెళితే గాజువాక మండలం దువ్వాడ సర్వే నెం. 140/5, సబ్బవరం మండలం వెదుర్ల నరవ సర్వే నెం.118తో పాటు జగ్గారాజుపేట సర్వే నెం.2లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకు పాల్పడు తున్నారు. సుమారు 30 కోట్లు విలువ చేసే సర్కారు భూమిని చదును చేసి ప్రహరీగోడ నిర్మిస్తున్న స్థానిక వీఆర్ఓ ఎందుకు పట్టించుకోవడం లేదు అర్థం కాని విషయం. ఈ ప్రభుత్వ స్థలం అటు సబ్బవరం మండలానికి గాజువాక మండలానికి సరిహద్దు లో ఉండడం వలన గతంలో ఒకరిపై ఒకరు మీదంటూ మీదంటూ చర్యలు తీసుకోకుండా వెనకడుగు వేయడంతో స్థానిక సమాచారం మేరకు జాయింట్ కలెక్టర్కు ఫిర్యాదు చేయగా. అప్పటి జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశాలతో అప్పటికే నిర్మించిన వున్న ప్రహరీగోడను మొత్తం నేలమట్టం చేసి ఇది ప్రభుత్వ స్థలమని హెచ్చరికబోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనపర్చుకోని హెచ్చరిక బోర్డులు పెట్టేరా తప్ప అక్రమార్కులపై భూ కబ్జా కేసులు కట్టకపోవడంతో మళ్లీ ప్రస్తుతం అదే ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వ అధికారులు పెట్టిన హెచ్చరిక బోర్డును దొంగలించి అధికారులకే సవాల్ విసురుతూ నా జోలికి వస్తే ఖబర్దార్ అంటూ కబ్జాదారులు ప్రభుత్వ స్థలాన్ని యదావిధిగా కబ్జాకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వ అధికారులు రక్షించాల్సి ఉన్నప్పటికీ అక్రమార్కులు ఆ స్థలాన్ని తన ఆధీనంలో పెట్టుకోని రక్షణ గోడ నిర్మించడం చర్చాంశంగా మారింది. 30 కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని పదేపదే కబ్జా చేస్తుంటే కబ్జాకు పాల్పడిన వారిపై ల్యాండ్‌గ్రాబింగ్ కేసులు నమోదు చేయకుండా కబ్జాదారులకు సహకరించడంతో నాకు ఎదురు లేదు అంటూ ఏ పార్టీ అధికారంలో వుంటే ఆ పార్టీ పంచన చేరి 30 కోట్లు విలువ చేసే సర్కారు భూమిని నాయకులకు తృణమో ఫలమో ఇచ్చి కాజేసే పనిలో నిమగ్నమయ్యారు అక్రమార్కుడు. ఈ అక్రమణలు వెనుక ఒక పచ్చచొక్కా నాయకుడు చక్రం తిప్పుతున్నట్లు తెలిసింది. కూటమి ప్రభుత్వానికి తలవొంపులు తెస్తున్న ఇలాంటి నాయకులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అంతేకాకుండా గత జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో నేలమట్టం చేసి బోర్డు పెడితే ప్రస్తుత అధికారులు ఎందుకు ఆ భూమిని కాపాడలేకపోతున్నారు. అక్రమార్కులకు ఎందుకు సహకరిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వ స్థలం రాత్రికి రాత్రే మంత్రాలతో సర్వే నెంబర్లు మారిపోతాయా అంటూ పలువురు ఎద్దేవా చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని రెవిన్యూ అధికారులు కాపాడలేకపోతున్నారని పలువురు అధికారులపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా రెండు జిల్లాల కలెక్టర్లు తక్షణమే స్పందించి 30 కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిని రక్షించాలని , అదేవిధంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు కోరుతున్నారు.

## విశాలాంధ్ర ప్రచరణ పుస్తకాల పఠనంతోనే విజ్ఞానం

### ఏయూ మాజీ వీసీ డాక్టర్ జిఎస్ఎన్ రాజు

విశాఖపట్నం, నవంబర్ 24, మేజర్‌న్యూస్

విశాలాంధ్ర ప్రచరణ పుస్తకాల పఠనంతోనే విజ్ఞానం కలుగుతుందని ఆంధ్ర యూనివర్సిటీ పూర్వపు వైస్ ఛాన్సలర్, ప్రస్తుత సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జిఎస్ఎన్ రాజు అన్నారు. ఆదివారం ఉదయం విశాఖ టర్నర్ సత్రం విశాలాంధ్ర పుస్తక మహెూత్సవం ప్రాంగణంలో పుస్తక ప్రదర్శనను విశాలాంధ్ర విజ్ఞాన సమితి చైర్మన్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు తో కలిసి సందర్శించారు. ముందుగా ఈ పుస్తక ప్రదర్శనకు విచ్చేసిన ఆచార్య జిఎస్ఎన్ రాజుకు విశాలాంధ్ర విజ్ఞాన సమితి చైర్మన్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం పుస్తక ప్రదర్శన సముదాయాన్ని సందర్శించారు. అనేక పుస్తకాలపై విశ్లేషణ చేశారు. ఈ సందర్భంగా ఆచార్య జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ మంచి పుస్తకాలు దొరికే చోటు విశాలాంధ్ర అని ఎవరు అడిగినా చెబుతారు అన్నారు. నేటికీ విజ్ఞానం అందుబాటులో ఉందంటే విశాలాంధ్ర విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో అనేక రకాల పుస్తకాలు ఒకే చోట పెట్టి , తెలుగు రాష్ట్రాల్లో విజ్ఞానాన్ని అందిస్తున్న ఏకైక సంస్థ విశాలాంధ్ర అని , సామాజిక, సాహిత్య రంగాలపై అంకితభావంతో విశాలాంధ్ర నేటికీ అనేక ప్రాంతాల్లో పుస్తక ప్రదర్శనలు పెట్టి, పుస్తక ప్రియులకు చేరువై ఎనలేని కృషి చేస్తుందని డాక్టర్ జిఎస్ఎన్ రాజు కొనియాడారు. అన్ని రకాల పుస్తకాలను ఒక చోట చేర్చి, డిజిటల్ రంగం దూసుకుపోతున్నప్పటికీ , పుస్తకాలకు ఆదరణ తగ్గలేదని చాటి చెప్పాలా విశాలాంధ్ర చేస్తున్న అభినందనీయమని విశాలాంధ్ర విజ్ఞాన సమితి చైర్మన్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు ని రాజు అభినందించారు. ఈ సందర్భంగా విశాలాంధ్ర విజ్ఞాన సమితి చైర్మన్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ సాహిత్యం తోపాటు అన్ని రకాల పుస్తకాలను ఒకే చోట పెట్టి, ఎగ్జిబిషన్ ద్వారా ప్రజలకు మరింత చేరువు కావాలని విశాలాంధ్ర ఈ ప్రదర్శన నిర్వహిస్తుందన్నారు. విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన కు రాష్ట్రంలో ఆదరణ తగ్గలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జెవి ప్రభాకర్, అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, అరసం కార్యదర్శి సి ఎస్ క్షేత్ర పాల్, సభ్యులు బొట్టా అప్పారావు , విశాలాంధ్ర దినపత్రిక విశాఖ ఎడిషన్ మేనేజర్ సనపల నరసింహులు, విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ పిఏ రాజు తదితరులు పాల్గొన్నారు.



## బిల్డర్ బరి తెగింపు

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేయడం విశేషం. రెసిడెన్షియల్ ఫోర్లకు ఒక లిఫ్ట్ ఏర్పాటు చేయగా... కమర్షియల్ కోసం ఏర్పాటు చేసుకున్న ఫోర్‌కు మరో లిఫ్ట్‌ను ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. ఈ అక్రమ నిర్మాణం కోసం సంబంధిత టౌన్ ప్లానింగ్ యంత్రాం గానికి తెలిసినప్పటికీ.. అవినీతి మత్తులో కూరుకుపోయిన అధికారులు, సిబ్బంది.. తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియమ నిబంధనలు ఉల్లంఘించి.. బిల్డర్ బరితెగించినప్పటికీ.. ఆ భవనం చర్యలు తీసుకోకుండా... అవినీతి మత్తులో కూరుకుపోయిన సిబ్బంది దొరికింది దొరికినట్లు జేబుల్లో వేసుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిపై జీవీఎంసీ ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి.

## అక్రమంగా షెడ్డు నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలు వినిపిస్తున్నాయి. మిథిలాపురీ వుడా కాలనీలో అక్రమంగా షెడ్డు నిర్మాణం జరుగుతున్న విషయం సంబంధిత ఏసీపీకి తెలిసినప్పటికీ.. రాజకీయ వత్తిడితో పాటు ముడుపులు మత్తు కారణంగా తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. జోన్ 2 జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది చేతివాటం ప్రదర్శించకుండా... మిథిలాపురీ వుడా కాలనీ కేంద్రంగా వెలుస్తున్న అక్రమ కట్టడాలను ఇప్పటికైనా నియంత్రించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కారవేదిక

### - ఎంపీడీవో జి పైడితల్లి వెల్లడి

గరుగుబిల్లి, నవంబర్ 24, మేజర్‌న్యూస్



మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మంను నిర్వహించడం జరుగు తుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి వెల్లడిం చారు. ఈమేరకు ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండల స్థాయి లో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని పేర్కొన్నారు. మండల స్థాయిలో ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను అందజే యాలని ఎంపీడీవో పైడితల్లి తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు తమ సమస్యలపై అర్జీలను అంద జేస్తే సంబంధిత శాఖల అధికారుల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నామని పేర్కొన్నారు.

## పదిమంది పేకాటరాయుళ్ల అరెస్టు



నెల్లిమర్ల, నవంబర్ 24, మేజర్‌న్యూస్

నెల్లిమర్ల మండలం సారిపల్లి గ్రామ పరిధిలో పేకాట ఆడుతున్న పదిమందిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ 13,150 నగదు స్వాధీ నం చేసుకున్నారు.గ్రామాల్లో ఎవరైనా జూదం ఆడినా,కోడి పందాలు నిర్వహించి నా తమకు సమాచారం అందించాలని సందర్భంగా ఎస్ఐ బి గణేశ్ పిలుపు నిచ్చా రు.జూదం,కోడిపందాల నిర్వాహకులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా ఎమ్మెల్యే అదితి పుట్టినరోజు వేడుకలు

విజయనగరం టౌన్, నవంబర్ 24, మేజర్‌న్యూస్



విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక అశోక్ బంగ్లా టిడిపి కార్యాలయంలో ముం దుగా సింహా చలం దేవస్థానం వేద పండి తులతో ఆశీర్వచనాలు అనంతరం తల్లిదండ్రులైన కేంద్ర మాజీ మంత్రి టిడిపి పొలెట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు, సునీల్ గణపతి ఆశీర్వచనాలు తీసుకోవడం జరిగింది. అంతరం బంగ్లాలో కార్యకర్తలు అభిమానులు ఏర్పాటు చేసిన వేదిక వద్ద డఫ్ అండ్ డెం విద్యార్థులతో కేక్ కట్ చేశారు. అనంతరం డఫ్ అండ్ థెం విద్యార్థులకు లక్ష రెండు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లాలో బాక్సింగ్ విద్యార్థులు ఏర్పాటు చేసిన కేక్ ని కట్ చేశారు. వేడుకల్లో భాగంగా అదితి విజయలక్ష్మి గజపతిరాజుకు విజయనగరం జిల్లా కి చెందిన టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు పూల మొక్కలు, పుస్తకాలు అందజేసిబు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆపదలో ఆపద్బాంధవుడు అనిశెట్టి చిరంజీవి



కొయ్యూరు, నవంబర్ 24, మేజర్‌న్యూస్

కొయ్యూరు గ్రామానికి చెందిన గడుతూరి రాము యొక్క కుమార్తె కు రక్తం సరిగా లేక అనారోగ్యంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో విషయం తెలుసుకున్న అనిశెట్టి చిరంజీవి శనివారం రాత్రి 11 గంటలకు సూరారం గ్రామానికి చెందిన పెనుగొండ మహేష్ సహకారంతో తుని "అమ్మ బ్లడ్ బ్యాంక్ లో అప్పటికప్పుడు డోనర్ కే జానకి నివాస్ ను ఏర్పాటు చేసి పాపకి అవసరమైన బ్లడ్ ఏర్పాటు చేసి ప్రాణాపాయ స్థితి లో వున్నా పాపను రక్షించారు.కాగా ఈ ఒక్కనెలలోనే మరో నలుగురికి రక్తం సరఫరా చేసినట్లు చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి ఉపయోగపడుతుందని, రక్త దానం చేయటానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన కోరారు. అలాగే ప్రాణాపాయ స్థితిలో ఉన్న తమ పాపను కాపాడిన అనిశెట్టి చిరంజీవి ఆపదలో ఆపద్బాంధవుడులా వచ్చి ఆదుకున్నాడని పాప తల్లిదండ్రులు కృతజ్ఞత తెలిపారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కారవేదిక

### – ఎంపీడీవో పి త్రివిక్రమారావు

సీతానగరం, నవంబర్ 24, మేజర్‌న్యూస్

మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను నిర్వహించడం జరుగు తుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని పి త్రివిక్రమారావు వెల్లడించారు. ఈమేరకు ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండల స్థాయి లో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని పేర్కొన్నారు. మండల స్థాయిలో ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను అందజే యాలని ఆమె తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు తమ సమస్యలపై అర్జీలను అంద జేస్తే సంబంధిత శాఖల అధికారుల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నామని పేర్కొన్నారు.

## కార్తీక మాసం నాలుగో ఆదివారం సందర్భంగా బీచ్, దేవాలయం కిట కిట

భీమునిపట్నం, నవంబర్ 24, మేజర్‌న్యూస్



కార్తీక మాసం 4వ ఆదివారం సందర్భంగా భీమిలిలో దేవాలయాలు, సాగర తీరం (బీచ్) భక్తులు, పిల్లలు లతో కిట కిట ఆడాయి. వివిధ ప్రాంతాల నుండి స్కూల్ పిల్లలు, తల్లిదండ్రులు, బస్సులు, సొంత వాహనాలతోను, ఆటోల్లో వచ్చి బీచ్ లో సేదతీర్చుకున్నారు. ఈ రోజంతా ఆనందంగా గడిపారు.

## తుఫాన్ ప్రభావం తగ్గేవరకు కోతలు కోయడం వాయిదా వేసుకోవాలి

### - ఏఈఓ ఎస్ కిరణ్ కుమార్

దేవరాపల్లి, నవంబర్ 24, మేజర్‌న్యూస్

ఈనెల 26 27 తేదీల్లో అధిక వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అధికారులు తెలపడంతో రైతులంతా కోతలు కోయడం వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ కిరణ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. దేవరాపల్లి మండలంలోని 2024 ఖరీఫ్ సంవత్సరంలో 8600 ఎకరాల్లో వరి పంట సాగు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం 27 నుంచి 30 శాతం రైతులు వరి కోతలు కోయడం జరుగుతుందని, ప్రస్తుత తుఫాను బారిన పడకుండా నువ్వు జాగ్రత్త తీసుకోవాలి కొన్ని సూచనలు చేశారు. ఈ తుఫాన్ ప్రభావం తగ్గే వరకు నాలుగు నుండి ఐదు రోజుల వరకు కోతలు కోయడం వాయిదా వేసుకోవాలన్నారు.పొలంలో నీరు నిల్వ ఉండకుండా నీరును పొలం నుండి బయటకు వెళ్లే మార్గం ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇప్పటికే కోతకోసిన వరి పనులను వెంటనే పొలంలో చిన్న చిన్న కుప్పలుగా లేదా కళ్లాల్లో కుప్పలుగా పెట్టుకోవాలని అన్నారు. వేసిన వరికుప్పలు గాలికి ఎగిరిపోకుండా, తడిసిపోకుండా వాటి మీద పరదాలు కప్పి బరువు పెట్టాలన్నారు. ఎక్కడైనా పొరపాటున వరి పనలు తడిచినట్లైతే గింజ మొలక రాకుండా రంగు మారకుండా ఉండడానికి 50 గ్రాములు కళ్ళు ఉప్పు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని ఆయన రైతులకు సూచినలు ఇచ్చారు.

## టి.నగరపాలెం తెలుగు దేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం



భీమునిపట్నం, నవంబర్ 24, మేజర్‌న్యూస్

భీమిలి మండలం, టి.నగరపాలెము గ్రామం లో తెలుగు దేశం పార్టీ సబ్యుత్వము కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ బోర్డు మెంబర్ పూసర్ల రామారావు యాదవ్ మాట్లాడుతూ సభ్యత్వము తీసుకున్న కార్యకర్తలు అందరికీ పార్టీ నుంచి సహాయ సహకారాలు, పార్టీ అండగా వుంటుందని అన్నారు. ..ప్రతి సభ్యునికి 5 లక్షలు ప్రమాద బీమా, మట్టి ఖర్చులు కు తక్షణమే 10 వేల రూపాయలు ఇస్తుంది.. సబ్యుత్వము తీసుకున్న కార్యకర్త ఎన్. టి. ఆర్. మోమోరియల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులు చదువులు కోసం ఉపకారవేతనాలు ,పేద విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పిస్తుంది. భవిష్యత్తులో వారి జీవిత ప్రయోజనాలు ఉంటాయి కాబట్టి ఓటు హక్కు ఉన్నా ప్రతి ఒక్కరూ 100/- తో సభ్యత్వం నమోదు చేసుకోవాలి..ఈ సభ్యత్వం రెండు సంవత్సరాలు వరకు పనిచేస్తుంది ... కావునా ప్రతి ఒక్కరూ సబ్యుత్వము తీసుకోవాలని గ్రామస్తులు కు తెలియజేయడమైనది...ఈ కార్యక్రమం లో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు తమ్మిన వెంకట రమణ పాత్రుడు, తెలుగు దేశం పార్టీ ప్రెసిడెంట్ దువ్వ సురేష్,దనాల రాజు, తెలుగు దేశం యూత్ ప్రెసిడెంట్ పోతిన సాయి కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దయాల్ నగర్ గౌరీ సేవసంఘం ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన

గాజువాక, నవంబర్ 24, మేజర్ న్యూస్



గాజువాక 74 వ వార్డు పరిధి దయాల్ నగర్‌లో గౌరీ సేవసంఘం ఆధ్వర్యంలో 35 వ గౌరీ పరమేశ్వరుల మహెూత్సవంలో భాగంగా ఆదివారం భారీ అన్నసమారాధన నిర్వహిం చారు. ఈ అన్నసమారాధన కార్యక్రమంలో 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి, తిప్పల దేవన్ రెడ్డి, తిప్పల గురుమూర్తి రెడ్డి , తిప్పల నితీష్ రెడ్డి పాల్గొని గౌరీ పరమేశ్వరలను దర్శించుకున్నా అనంతరం అన్నసమారాధనా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 35 ఏళ్లుగా కార్తీక మాసంలో దయాల్ నగర్ తో పాటు పరిసర ప్రాంతాలన్నీ కూడా ఆజ్ఞాత్మక శోభతో శివనామంతో మారుమోగుతుందని అన్నారు. కార్తీక మాసం 30 రోజులు ప్రజలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో గౌరీ పరమేశ్వరులకు పూజలు చేసి అనకాపల్లి గౌరమ్మ పండగ తర్వాత మరో అనకాపల్లి వాతావరణం తీసుకొచ్చేలా గవర జాతీయులు ఉత్సాహం నిర్వహించడం ఎంతో ఆనందకరమైన విషయం అన్నారు. ఈ అన్న సమరాదన కార్యక్రమంలో సుమారు పదివేల మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గౌరీ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు,ఆడారి రాము, ఆడారి బాల శ్రీను, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘమిత్ర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఘనంగా 20 వసంతాల వార్షికోత్సవ వేడుకలు

### – పలువురు అతిథులు రాక, ఘనంగా సన్మానాలు



కే కోటపాడు, నవంబర్ 24, మేజర్‌న్యూస్

సంఘమిత్ర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ 2004 లో స్థాపించి ఈనాటికి 20 సంవత్సరములుగా నిర్విరామంగా వివిధ సేవా కార్యక్రమములు చేసిన సందర్భంగా 20వ వార్షికోత్సవం మండల కేంద్రం కే. కోటపాడు శ్రీరామ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఉదయం ఘనంగా జరిగింది. సంఘమిత్ర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బండారు రామచంద్ర రావు అధ్యక్షతనలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయపురెడ్డి శ్రీనివాస వరప్రసాద్ బసవరాజు పాల్గొని మాట్లాడుతూ సంఘమిత్ర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహించు విద్యా జ్యోతి కార్యక్రమాలకు ఇకపై ముందు కూడా సహాయం చేస్తానని, రాబోయే కార్యక్రమాలకు కూడా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. అంతరం డాక్టర్ ఎల్ ఆర్ ఎస్ గిరినాథ్ మాట్లాడుతూ, హెప్టైటిస్ బి సి వ్యాక్సిన్స్ కేంద్ర ప్రభుత్వం ఉత్తరాంధ్రవ్యాప్తంగా ప్రాజెక్టు నిర్వహిస్తోందని, మన పరిసర గ్రామాలలో మన సంఘమిత్ర ఆధ్వర్యంలో వేయుటకు సహకరిస్తానని తెలిపారు. అలాగే సంఘమిత్ర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బండారు రామచంద్ర రావు మాట్లాడుతూ, మన సమాజంలో విద్య, వైద్య అవసరాల ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి కావలసిన విద్య, వైద్య సహాయం అందిస్తామని తెలియపరచారు. సంఘమిత్ర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రధాన కార్యదర్శి బొంతు మంగపతి మాట్లాడుతూ, భవిష్యత్తులో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో పద్మ పూజిత ఫైనాన్స్ కంపెనీ చైర్మన్ రాయపురెడ్డి శ్రీనివాస్ వరప్రసాద్ బసవరాజుని, బ్లడ్ మాన్ వినోద్ బాలు ని, సృజన వాణి ట్రస్ట్ వారిని, అమ్మ హెల్పింగ్ హార్ట్స్ వారిని, ఉపాధ్యాయులు ఆర్ నాగేశ్వరరావు , ఆర్. తమ్మునాయుడు వ్యాయామ ఉపాధ్యాయులు , కె. వరలక్ష్మి ఉపాధ్యాయులు ని సంఘమిత్ర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అలాగే ఈ కార్యక్రమంలో 10 మంది ఆర్గాన్ డొనేషన్ చేయు వ్యక్తులకు సర్టిఫికెట్స్ అందజేశారు. మరియు కే కోటపాడు, దాలివలస పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ టీం సభ్యులు ఎల్వి నారాయణరావు, మురళీకృష్ణ మాస్టారు, బండారు గోవిందు, లెక్కల గోపి, డాక్టర్ మధుసూదన పాత్రుడు, డాక్టర్ బండారు అప్పలనాయుడు, డాక్టర్ సరిత, బత్తి కుమార్, వైగో, సూరెడ్డి బాబురావు, లెక్కల కోటేశ్వరరావు, సూరెడ్డి శ్రీనివాసరావు, కిలపర్తి శ్రీనివాసరావు, తదితర మిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల ఉపాధ్యాయులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు బొత్తాడ గౌరీ శంకరరావు డిమాండ్

గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 24, మేజర్‌న్యూస్



గత అయిదు రోజులుగా రాష్ట్రంలో ఉన్న గిరిజన గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులు శాంతియుత నిరసనలు చేస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం అన్యాయమనీ గుమ్మలక్ష్మీపురం మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు బొత్తాడ గౌరీ శంకర్రావు అన్నారు. ఆదివారం ఆయన గుమ్మలక్ష్మీపురంలో విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.అలాగే ప్రభుత్వం త్వరలో ప్రకటించబోతున్న మెగా డీఎస్సీలో గురుకుల పాఠశాలల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల పోస్టులకు మినహాయింపు ఇవ్వాలన్నారు. గురుకుల పాఠశాలలో ఉదయం 5గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అలుపెరగకుండా గిరిజన పిల్లల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వాలు మొండి చేయి చూపించడం అన్యాయమన్నారు. ఉదయం నుండి రాత్రి వరకు శ్రమిస్తున్నప్పటికీ టీజీటి లకు 12వేలు,పీజిటి లకు 14వేలు, జూనియర్ అధ్యాపకులకు 16వేలు, పి.ఈ.టీ లకు 9,500,ఫిజికల్ డైరెక్టర్లకు 12 వేలు మాత్రమే ప్రభుత్వాలు చెల్లిస్తున్నాయని, సుప్రీంకోర్టు ఆదేసానుసారం పనికి తగ్గ వేతనాన్ని చెల్లించాలన్నారు. సమాన పనికి సమాన వేతనాన్ని చెల్లించాలన్న సుప్రీంకోర్టు తీర్పును కూడా పట్టించుకోకపోవడం అన్యాయమని అన్నారు. భవిష్యత్తులో గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న 1633 మంది ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులను సీఆర్టీలుగా అప్ గ్రేడ్ చేసి, 2022 పిఆర్సి ప్రకారం జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే శనివారం స్థానిక ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ ని విజిట్ చేయడం జరిగిందనీ, ఎక్కడా కూడా ఉపాధ్యాయులు లేక పాఠశాలలో నిర్మానుష్యంగా ఉంటూ గందరగోళం పిల్లలు, వారి చదువులు ఉండటాన్ని గుర్తించామన్నారు. గత 2005 సంవత్సరం నుండి గిరిజన గురుకుల పాఠశాలల్లో చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ఏమాత్రం అన్యాయం చేయకుండా వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గిరిజన గురుకుల పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# మళ్ల సురేంద్ర, బొడ్డేడ నాగ గంగాధర్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

## కష్టపడిన ప్రతి ఒక్కరికి టిడిపి సముచిత స్థానం కల్పిస్తుంది- రాయపు రాజుపేటలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ల అభినందన సభలో- ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు



చోడవరం, నవంబర్ 24, మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ లో ఉంటూ , పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తను పార్టీ ప్రత్యేకంగా గుర్తించడంతోపాటు, వారికి సముచిత స్థానం కల్పిస్తుందని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు అన్నారు. మండలంలోని రాయపు రాజుపేట గ్రామంలో నూతనంగా నియామకమైన రాష్ట్ర గవర వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్ల అభినందన సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బొడ్డేడ రామునాయుడు, స్థానిక టిడిపి నాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్, అనకాపల్లి జిల్లా టిడిపి అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, రాష్ట్ర గవర వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, చోడవరం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్ ను అభినందిస్తూ గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా ,ఐదు దఫాలు చోడవరం మండల పార్టీ అధ్యక్షునిగా నాగ గంగాధర్ విశేష కృషి చేశారని, అలాగే అనకాపల్లిలో మల్ల సురేంద్ర టిడిపి పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసినందుకు పార్టీ అధిష్టానం గుర్తించి, గవర కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ల పదవులను ఇచ్చి సముచిత స్థానం కల్పించిందన్నారు. అంతకుముందు గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే రాజు పార్టీ పెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గవర కమ్యూనిటీ అభివృద్ధికి తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు కనిశెట్టి మత్స్యరాజు, బీసీ వెల్ఫేర్ జోనల్ కోఆర్డినేటర్ పూతి కోటేశ్వరరావు, మజ్జి గౌరీ శంకర్, దాడి బాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్లు బొడ్డేడ శ్రీనివాసరావు, ఉల్లూరి హరికృష్ణ, పెంటకోట అజయ్, భీమర శెట్టి శ్రీనివాసరావు, మల్ల గణేష్ కుమార్, ఆళ్ల మంగరాజు, వేగి పరమేష్, స్థానిక టిడిపి నాయకులు బుద్ధ జగ్గారావు, బొడ్డేడ ప్రభాకర్, బొడ్డేడ శ్రీనివాసరావు, పసుపులేటి వెంకట్, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యాజమాన్యం మొండి వైఖరి వీడాలి: యూనియన్ నాయకులు



చీపురుపల్లి, నవంబర్ 24, మేజర్‌న్యూస్

వెంకట్రామ పౌల్ట్రీస్ యాజమాన్యం తన మొండి వైఖరిని విడనాడి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. వెంకట్రామా పౌల్ట్రీ ఉద్యోగులు ఆదివారం నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘ నాయకులు ఐ గురునాయుడు, టి ఈశ్వరరావు, పి సన్యాసిరావు, ఎస్ ఉత్తమ కుమార్ లు విలేకరులతో మాట్లాడారు. వేతన ఒప్పందం పై గతంలో యాజమాన్యం ఒప్పుకున్న వేతనాలనే ప్రస్తుతం చెల్లించేందుకు నిరాకరిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు నెలలుగా తమ వేతనంతో పాటు రావలసిన అదనపు బకాయిలను యాజమాన్యం చెల్లించకుండా కార్మికులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. వెంకటరామ పౌల్ట్రీ లో స్థానికంగా 170 మంది, స్థానికేతర్లుగా సుమారు 450 మంది ఉద్యోగులు వివిధ రకాల విధులు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. వీరందరికీ గత ఆరు నెలలుగా చెల్లించవలసిన బకాయిలను యాజమాన్యం చెల్లించకుండా మొండి వైఖరి అవలంభిస్తోందని చెప్పారు. గత ఏడాది సుమారు రూ.2200 వేతనం పెంపుదలకు అంగీకరించిన యాజమాన్యం ఈ ఏడాది ఇంక్రిమెంటు రూ. 250 మాత్రమే ఇస్తామని చెప్పడం కార్మికులకు తీరని ఆర్థిక నష్టం కలిగిస్తుందన్నారు. యాజమాన్యం ఇదే వైఖరితో కొనసాగితే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే పలుమార్లు కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యంతో చర్చలు జరిపినప్పటికీ యాజమాన్యం తమ డిమాండ్లను ఒప్పుకోవడం లేదని, దాని కారణంగానే నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ విధులు నిర్వహిస్తున్నామని వారు వివరించారు.

# ఫ్రీ మెడికల్ క్యాంపు నిర్వహించిన డాక్టర్ ఎస్వి రామమూర్తి

పాచిపెంట, నవంబర్ 24, మేజర్‌న్యూస్



మండల కేంద్రమైనటువంటి పాచిపెంట గ్రామంలో స్థానిక కమ్యూనిటీ హాల్ వద్ద ఆదివారం సాలూరు పట్టణానికి చెందిన సీనియర్ వైద్యులు మరియు చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ ఎస్ వి రామ్మూర్తి ఫ్రీ మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ వైద్యులు, చిన్నపిల్లల వైద్యుని పనలు డాక్టర్ ఎస్ వి రామ్మూర్తి మాట్లాడుతూ వచ్చే సంవత్సరం ఫిబ్రవరి నాటికి రిటైర్మెంట్ అవుతున్న కారణంగా సమాజంలో సామాజిక సేవలు చేయాలని ఉద్దేశంతో పలు గ్రామాలలో ఫ్రీగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫ్రీ మెడికల్ క్యాంపులో 35 మంది రోగులకు ఉచితంగా వైద్య చికిత్సలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ 35 మంది రోజలలో ఇద్దరు రోగులకు గుండె సమస్య లు ఉండటం గుర్తించి వారిని గుండె వైద్య నిపుణులు వద్ద వైద్య పరీక్షలు చేయించుకోవాలని వారిని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి వైద్యులు కేసి నాయుడు మరియు మెడికల్ షాపుల నిర్వాహకులు, రోగులు పాల్గొన్నారు.

# గిరిజనులకు ఉచితంగా రగ్గులు పంపిణీ

పాచిపెంట, నవంబర్ 24, మేజర్‌న్యూస్



మండలంలో గల తులసి జోరి వలస గిరిజన గ్రామంలో ఆదివారం తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బొడ్డేపల్లి లక్ష్మి జ్ఞాపకార్థం సందర్భంగా గిరిజనులకు ఉచితంగా రగ్గులు పంపిణీ కార్యక్రమాన్ని సంచ^లన ఫౌండేషన్ అధ్యక్షులు బొడ్డేపల్లి రామ కృష్ణారావు నిర్వహించారు. ముందుగా కీర్తి శేషులు అయినటువంటి బొడ్డేపల్లి లక్ష్మి చిత్ర పటానికి పూలు మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీనియర్ ఎయిర్ వెటరన్ సాగి నారాయణ రాజు చేతుల మీదుగా రగ్గుల పంపిణీ కార్యక్రమాన్ని చేయడమైనది. కిరణ్ మహిళ సమాఖ్య సభ్యులు ఫాతిమా, సాయి లక్ష్మి, బి శ్రీనివాసరావు, విశ్వనాధ్ పాల్గొన్నారు.

# నేడు మండల పరిధిలో గ్రీవెన్స్

## - ఎంపీడీవో రూపేష్



పార్వతీపురం రూరల్, నవంబర్ 24, మేజర్‌న్యూస్

మండల పరిధిలో ఎటువంటి సమస్యలు ఉన్న సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగే పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసుకోవచ్చని సమస్యను త్వరితగతిన పరిష్కారం చూపిస్తామని ఎంపీడీ వో రూపేష్ అన్నారు. ఈ గ్రీవెన్స్ సెల్‌లో మండల పరిధిలో గల అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని తెలిపారు. ప్రజ లు గుర్తించి వారి వారి సమస్యలను మండల పరిషత్ కార్యాలయంలోనే ఫిర్యాదు చేసుకోవాలని, ఈ విషయాన్ని నాయకులు కూడా గమనించాలని కోరారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

## - 150 మంది రోగులకు వైద్య పరీక్షలు



దేవరాపల్లి, నవంబర్ 24, మేజర్‌న్యూస్

దేవరాపల్లి రామాలయం వద్ద సంజీవని క్లినిక్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు ప్రారంభించారు. ఎముకల వైద్య నిపుణులు మళ్ల వేణు 150 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి నాయుడు, వార్డు మెంబర్ కొల్లి ఈశ్వరరావు, మళ్ల రామకృష్ణ, ఇట్లా నారాయణరావు, చిటిమిరెడ్డి నాయుడు, వరదపురెడ్డి ఎర్రునాయుడు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



దేవరాపల్లి, నవంబర్ 24, మేజర్‌న్యూస్

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. ఆదివారం చోడవరం క్యాంప్ కార్యాలయంలో నాలుగు మండలాలకు సంబంధించి 8 మంది బాధితులకు రూ. 9 కోట్ల 97 లక్షల 208 లు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ చెక్కులను బాధిత కుటుంబాల వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ఇంకా ఎవరైనా బాధితులు ఉంటే పూర్తి బిల్లులతో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రొంగలి మహేష్, మండల టిడిపి అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ సిరికి సన్యాసినాయుడు, పాచిల కృష్ణ, ఇల్రా జగ్గారావు తదితరులు ఉన్నారు.

# టి ఆర్ ఎన్ వలసలో సంకల్పం కార్యక్రమం

## - ఎస్ ఐ రమేష్ నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం



గరుగుబిల్లి, నవంబర్ 24, మేజర్‌న్యూస్

మండలంలోని మరుపెంట గ్రామపంచాయతీ పరిధిలోని తులసి రామినాయుడువలస గ్రామంలో స్థానిక ఎస్ ఐ పి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాలకు బానిస కావద్దని పేర్కొంటూ అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని హితవు పలికారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా ప్రస్తుతం పెరిగిపోతున్న సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించ డంతోపాటు ద్విచక్ర వాహన చోధకులు విధిగా హెల్మట్ ధరించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ స్తులు,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 84 నాటు సారాయి ప్యాకెట్లు పట్టివేత

సీతానగరం, నవంబర్ 24, మేజర్‌న్యూస్



సీతానగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గరుగుబిల్లి మండలం కొంకడివరం గ్రామం, దాడులు చేసి ఒక నాటు సారాయి కేసుని నమోదు చేసి వారి వద్ద నుండి 84 నాటు సారాయి ప్యాకెట్లు స్వాధీనపరచుకోవడం జరిగిందని సీతానగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సీఐ డి పద్మావతి తెలిపారు. ఈ మేరకు మాట్లాడుతూ పరిధిలో ఎటువంటి అక్రమ మద్యం అమ్మకాలు మరియు నాటు సారాయి విక్రయాలు జరిగిన ప్రైవేట్ మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయించినచొ 944090 2373 నెంబర్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వాల్సిందిగా సమాచారం ఇచ్చిన వారు వివరములను గోప్యంగా ఉంచబడును తెలిపారు.

# గ్రంధాలయంలో చదవడం మాకిష్టం

## శాఖాగ్రంధాలయం నిర్వాహకులు మధుసూదన రావు

## - విద్యార్థులకు పలురకాల ఆటలు పోటీలు



గరుగుబిల్లి, నవంబర్ 24, మేజర్‌న్యూస్

మండల కేంద్రంలోని శాఖ గ్రంధాల యంలో జిల్లా గ్రంథాల యసంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మి ఆదేశాలు మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమంను నిర్వహించారు. పద్యంలు, గద్యంలు మరియు క్రీడా పోటీలను విద్యా ర్థులకు నిర్వహించారు. ఈసందర్భం గా శాఖ గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూద నరావు మాట్లాడుతూ ఈ సందర్భంగా భక్తకవి పోతన జీవిత చరిత్రను విద్యార్థులకు చదివి వినిపించారు. గ్రంథాలయాల్లో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే పలు రకాల పుస్తకాలను సిద్ధం చేశామని వీటిని చదువు కోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్త కాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వహి స్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమంను విజయవంతం గా నిర్వహించడంతో పాటు విద్యా ర్థులకు చదువుపై ఆసక్తి కలిగిం చేలా పలు కార్యక్రమాలు నిర్వ హించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిర్వహించిన చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యా ర్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని గ్రంథా లయ నిర్వాహకులు మధుసూద నరావు తెలిపారు. ఈకార్య క్రమంలో పాఠకులు , విద్యా ర్థులు పాల్గొన్నారు.

# రైతుకు సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

## - రైతుల కోసమే రెస్కో పునరుద్ధరణ : కిమిడి



చీపురుపల్లి, నవంబర్ 24, మేజర్‌న్యూస్

రైతు సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు నాయుడు పాలనలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, అందులోని భాగంగానే ఆర్ ఈ సీ ఎస్ (రెస్కో)ను పునరుద్ధరించేందుకు అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించినట్టు ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. గత పాలనలో రైతులను అన్ని విధాలా జగన్ ప్రభుత్వం దోచుకుందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతుని అన్ని విధాలా ఆదుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్న ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని కళా వెంకట్రావు పేర్కొన్నారు. రైతులు పండించిన పంటను తమకు నచ్చిన గిట్టుబాటు ధరకు నచ్చిన మిల్లర్లకు అమ్ముకోవచ్చన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులు పండించిన ధాన్యాన్ని తమకు నచ్చిన విధంగా విక్రయించుకునే అవకాశం లేకపోయిందన్నారు. గతంలో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మిల్లర్లకు మాత్రమే విక్రయించేందుకు ధాన్యం లోడ్లతో పాటు రైతులు మిల్లర్ల వద్ద నాలుగైదు రోజులు పడిగాపులు పడేవారని ఆయన గుర్తు చేశారు. రైతు పండించిన ధాన్యానికి ధర నిర్ణయించు కొనే హక్కు రైతుకు లేకపోయేదన్నారు. రైతుకు గిట్టుబాటు ధర కల్పించడమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యమన్నారు. కొనుగోలు కేంద్రం ద్వారా అమ్ముకునే రైతులకు రవాణా ఖర్చులు, గోనె సంచుల ఖర్చులు, లేబర్ చార్జీలను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కష్టాల్లో ఉన్నప్పటికీ జగన్ ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన రూ .1600 కోట్ల బకాయిలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లించిందన్నారు. ఈ ప్రాంతంలో జలాశయాల అభివృద్ధి కోసం రూ.100 కోట్ల అవసరం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్ళినట్టు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతు కళ్ళల్లో ఆనందం చూసేందుకు రైతులు శాశ్వతంగా ఇబ్బంది లేకుండా వ్యవసాయం సాఫీగా సాగేందుకు అణువు గా జలాశయాలను అభివృద్ధి పరిచేందుకు రూ .100 కోట్ల మంజూరు చేయిస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రాష్ట్రంలో జగన్ దుష్ట పాలన పోయిన తర్వాత ప్రకృతి కూడా అనుకూలించడం తో అన్ని ప్రాంతాల్లోనూ పంటలు బాగా పండాయన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి రైతులకు అందవలసిన పరిహారం ధాన్యం కొనుగోలు సొమ్మును తక్షణమే రైతుల ఖాతాలో జమ అయ్యేవిధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు దృష్టి సారించాలని సూచించారు. రైతులు పండించిన ధాన్యానికి డబ్బులు రాలేదని గిట్టుబాటు ధర రాలేదని మిల్లర్లు మోసగించారనో వదంతులు రాకూడదన్నారు. రైతులు పూర్తిస్థాయిలో వ్యవసాయం చేసేందుకు అనుకూలంగా కొత్తగా 8 సబ్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి నట్టు చెప్పారు. ఈ ప్రాంతంలో రైతులకు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు. వ్యవసాయ రంగానికి నిరాటంకంగా విద్యుత్ కొనసాగించేందుకు వీలుగా ఆర్ఇసిఎస్ సంస్థను ఏపీ ఈపిడిసిఎల్ లో విలీనం జరగకుండా చూడాలని అసెంబ్లీలో ప్రస్తావించానని ఆయన మరోసారి గుర్తు చేశారు. ఎన్నికల ముందు కూటమి పార్టీలు ఇచ్చిన హామీ మేరకు ఆర్ఇసిఎస్ ను ఆర్ఇసిఎస్ గానే కొనసాగించాలని అందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కే త్రిమూర్తులు రాజు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ విజనిగిరి శ్రీనివాస రావు, బిజెపి నాయకులు ఎస్ వి ఎల్ ఎన్ రాజు, ఇప్పిలి నీలకంఠం, టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు, ముళ్ళు రమణ, ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, ఆర్డీవో బి సత్య వేణి, తహసిల్దార్ ఎన్ రాజారావు, వ్యవసాయ శాఖ ఏడి ఎన్ కోటేశ్వరరావు, ఆరతీ సాహు, ఏవో రఘు, కర్లాం, పెదనడిపల్లి, రామలింగాపురం పిఎసిఎస్ అధికారులు, కార్యదర్శులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టి మన్యానికి విచ్చేసిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

డుంబ్రిగుడ, నవంబర్ 24, మేజర్‌న్యూస్



మండలంలో ఘన స్వాగత ఆహ్వానం పలికింది. డుంబ్రిగుడ, కించుమండ, అరుకు ప్రధాన కేంద్రాల్లో గిరిజన మహిళలు పూల వర్షంతోపాటు పూలమాలలు వేసి ఘన స్వాగతాన్ని పలికారు. మండల కేంద్రం డుంబ్రిగుడలో విజయనగరం ఆర్టీసీ డివిజన్ రీజనల్ చైర్మన్ దొన్నుదొరతో కలిసి సందర్శించగా గిరిజన మహిళలు థింసా నృత్యాలతో ఘన స్వాగతాన్ని పలికి హారతులిచ్చారు. అనంతరం థింసా నృత్యంలో భాగస్వాములయ్యారు. కిడారి సందర్శనతో మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. చంద్రబాబు నాయకత్వంలో గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆయన ప్రజలకు విన్నవించారు. తిరుగు ప్రయాణంలో అరకులోయ నియోకవర్గ కేంద్రానికి ఆయన చేరుకున్నారు. తెదేపా మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు, టీఎన్టీయూసీ ఆరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి స్వామి, ఎంపీటీసీ సభ్యురాలు గీత, మాజీ మండల అధ్యక్షుడు కమ్మిడి సుబ్బారావు తెదేపా శ్రేణులు ఘన స్వాగతాన్ని పలికారు.

# అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పిక్నిక్ స్పాట్స్‌లో పోలీసుల నిఘా



విజయనగరం క్రైం, నవంబర్ 24, మేజర్‌న్యూస్

కార్తీక మాసం వారాంతం సందర్భంగా జిల్లాలో విహార యాత్రలకు, పిక్నిక్ లకు ఎక్కువ మంది ప్రజలు వెళ్ళే అవకాశం ఉన్నందున, ఆయా ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టడంతోపాటు, ముందస్తుగా నిఘా ఏర్పాటు చేసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పిక్నిక్ కేంద్రాలు, విహార ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బంది ఆయా ప్రాంతాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడంతోపాటు, మహిళల భద్రతకు నిఘా ఏర్పాటు చేసారు. యువత లైసెన్సులు లేకుండా వాహనాలను మితిమీరిన వేగంతో నడిపి, ప్రమాదాలకు గురవ్వడం లేదా ప్రమాదాలకు కారకులయ్యే అవకాశం ఉన్నందున ఆయా మార్గాల్లో వాహన తనిఖీలు చేపట్టారని జిల్లా ఎస్పీ తెలిపారు. విహార యాత్రలు నిర్వహించే ప్రాంతాలు, పిక్నిక్ స్పాట్స్ వద్దకు వచ్చే మహిళలు, యువతులు ఈవ్ టీజింగుకు, వేధింపులకు గురి కాకుండా మహిళల భద్రతకు సంబంధిత అధికారులు భద్రత ఏర్పాట్లు చేపట్టడంతోపాటు, డే బీట్లు, బందోబస్తు, మహిళా బీట్లును ఏర్పాటు చేసి, ఎటువంటి అల్లర్లు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారని జిల్లా ఎస్పీ తెలిపారు. పిక్నిక్ పేరుతో అసాంఘిక కార్యకలాపాల నిర్వహణకు తావులేకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి, పేకాట, జూదం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి కార్యకలాపాలు జరగకుండా చర్యలు చేపట్టడంతోపాటు, నిర్వాహకులతో ముందుగా సమావేశమై, అసాంఘిక కార్యకలాపాలు, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కోరడం, సత్ఫలితాలిచ్చింది. ఎక్కడైనా పేకాటలు నిర్వహిస్తే, వారిపై దాడులు నిర్వహించి, వారిని అరెస్టు చేయడం, బెట్టింగులకు వినియోగించిన నగదును సీజ్ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ భద్రత ఏర్పాట్లును విజయగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు పర్యవేక్షించగా, సంబంధిత సిఐలు, ఎస్ఐలు భద్రత చర్యలు చేపట్టారు.



# అక్రమఇసుక వ్యాపారం వైసీపీ నాయకులకే సొంతం

### – ఐదేళ్ల కాలంలో ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి చేశారా?

### – తప్పుడు ప్రచారాలు మనుకోవాలి, టిడిపి నాయకులుహితవు



నరసన్నపేట, నవంబర్ 24, మేజర్‌న్యూస్

అక్రమ ఇసుక వ్యాపారం వైసీపీ నాయకులకే సొంతమని, ఐదేళ్ల వైసిపి పాలన కాలంలో ప్రభుత్వ ఆసుపత్రి పనులు పూర్తి చేశారా? తప్పుడు ప్రచారంతో ప్రజలలో చులకన కావద్దని వైసీపీ నాయకులకు నరసన్నపేట నియోజకవర్గ టిడిపి నాయకులు హితవు పలికారు. నరసన్నపేట టిడిపి పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓర్వలేని వైసిపి నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, గతంలో వైసిపి నాయకులు చేసిన దోపిడీలను, విధానాలను ప్రజలు గమనించికూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారని, నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులుగా బగ్గు రమణమూర్తిని 30 వేల మెజారిటీతో గెలిపించారని, కనీస ప్రతిపక్షాన్ని కూడా ప్రజలు వైసీపీకి ఇవ్వలేదని టిడిపి నాయకులు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల పాలనా కాలంలో రాష్ట్రాన్ని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తూ ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారని టిడిపి నాయకులు అన్నారు. ఐదు నెలల పాలనా కాలంలో 50 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పెట్టిస్తున్నారని, నియోజకవర్గ ఎమ్మెల్యే అభివృద్ధి పై దృష్టి సారించి పాలన సాగిస్తుంటే లేనిపోయిన ఆరోపణలతో వైసీపీ నాయకులు అసత్య ప్రచారం చేయడానికి ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. 2014 –2019 టీడీపీ హయాంలో రమణమూర్తి శాసనసభ్యులుగా ఉన్నప్పుడు 50 పడకల ఆస్పత్రి అభివృద్ధి చేశి అందుబాటులోకి తేవడమే కాకుండా మరల 100 పడకలు హాస్పిటల్ గా మర్చి 12.60కోట్ల రూపాయిలతో బిల్డింగ్ శాంక్షన్ చేశి అప్పటి మంత్రి కింజరాపు అచ్చెన్నాయిడుతో పనులు ప్రారంభించడం జరిగింది.కానీ గడిచిన 5సంవత్సరాలు వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడ వేశిన గొంగళి అక్కడ విడిచిపెట్టడమే కాకుండా ఎన్నికల ముందు హట్టాహసంగా 50% కూడ పనులు పూర్తి చేయ కుండా కనీస మౌలిక వసతులు లేకుండా ప్రారంభించడం వైసీపీ నాయకుల గొప్పతనమా? మళ్ళీ కూటమి ప్రభుత్వం వచ్చి రమణమూర్తి శాసన సభ్యులుగా ఎన్నికైన వెంటనే హాస్పిటల్ పరిసర ప్రాంతాలను పర్యావేక్షించి సిబ్బందితో సమావేశం నిర్వ హించి రోగులు పడుతున్న ఇబ్బందును పరిగణలోకి తీసుకొని తక్షణమే లక్ష 80వేల రూపాయిలతో జనరేటారు రిపేర్ పనులు పూర్తిచేయ్యడం హాస్పిటల్ రక్షణ ప్రహరీ గోడ మంజూరు చెయ్యడం, రోగులకు మంచి ఆహారం అందించడంలో కూడా కీలకపాత్ర పోషించారు అని, అలాగేమళ్ళీ 100 పడకల హాస్పిటల్ గురించి 16వ అసెంబ్లీ సమావేశంలో ప్రస్థావించి పనులు ప్రారంభిం చడం సంతోషంగా ఉంది అని అన్నారు.. ఇటువంటి అభివృద్ధి కార్యక్రమలు చూశి ఓర్వలేక కొంతమంది నాయ కులు.. 40 సంవత్సరలు ప్రజా జీవితంలో ఎటువంటి అవినీతి మచ్చ లేని ఎమ్మెల్యే రమణమూర్తి పైన కొందరు వైసీపీ నాయ కులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు అని. కూటమి ప్రభుత్వం ఏర్పాడి ముఖ్య మంత్రివర్యులు నారా చంద్ర బాబునాయుడు పేద ప్రజలు గృహ నిర్మాణాలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా అందరికి అందుబా టులో ఉండాలి అని ఉచిత ఇసుక విధానం అందుబాటులో తీసుకు వచ్చిన నుండి ప్రజలు సంతోషించి కూటమి నాయకులకు అభినందనలు తెలియచేస్తుంటే గతంలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వైసీపీ నాయకులు ఓర్వలేక తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తున్నారు అని ఇది మంచి పద్ధతి కాదు అని అన్నారు గతంలో నియోజకవర్గంలో ఇసుక, మద్యం, ప్రభుత్వ ఆస్తులు కబ్జాలు, ఉద్యోగాలు పేరిట కార్యకర్తలు దగ్గర డబ్బులు వసూలు చేసిన ఘనత వైసీపీ నాయకులుదేనని వాటిని గమనించి ప్రజలు తగిన బుద్ధి చెప్పారు అని అన్నారు..వైసీపీ నాయకులు సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు చెయ్యడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వాళ్ళించి నట్టుగా ఉంది అని ఎద్దేవ చేశారు.మండల మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్ర శేఖర్, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణంనాయుడు,రాష్ట్ర వాణిజ్య కమిటీ కార్యదర్శి,జామి వెంకటరావు ,రాష్ట్ర రైతు కార్యదర్శి జల్లు చంద్రమౌళి ,పోలాకి మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పల నాయుడు , సీనియర్ నాయ కులు, బైరి భాస్కరరావు, సూరపు నారాయణ దాసు ,మైల పల్లి త్రినాధ్ రావు ,పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు, వార్డు సభ్యులు గోలివి రామారావు , బత్కాల సంతోషి ,మహిళ కార్యదర్శి బలగ భారతి ,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ.యుగంధర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోరు. వాసుదేవరావు, కొన్న శ్రీనివాసరావులు పిలుపు



శ్రీకాకుళం, నవంబర్ 24, మేజర్‌న్యూస్

అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలు శ్రీకాకుళం జిల్లా కేంద్రంగా ఫిబ్రవరి 6, 7,8,9 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీ. యుగంధర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోరు వాసు, కొన్న శ్రీనివాసరావు లు తెలిపారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగి ఒదని యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వా లు విఫలమయ్యాయని ఆరోపించారు. అందరికీ విద్య, వైద్యం, ఉపాధి భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులుగా గుర్తించినా విద్య వ్యాపారంగా మారిందని, వైద్యం అందరికీ అందడం లేదని, చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు దొరకడం లేదని ఆరోపించారు.పోరాటాల పురిటి గడ్డగా నెలకొన్న శ్రీకాకుళం జిల్లాలో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహా సభలు జరుగుతున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున యువత కదిలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈ సమావేశంలో ఏఐవై ఎఫ్ నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షునిగా అరవింద్, కార్యదర్శిగా సాంబ శివరాజు, ఉపాధ్యక్షు లుగా కర్ణవీరుడు, ఆమోష్, సహాయ కార్యదర్శులుగా రాము, వాసు, కోశాధికారిగా వీ. శ్యామ్ లను కమిటీ ఎన్నుకున్నది. ఏఐవైఎఫ్ నాయకులు వసంతరావు,క్రాంతి, వెంకటరమణ,హరి,రామారావు,రాజారావు,ఢిల్లీశ్వరరావు,తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి తీరంలో పర్యాటకుల కోలాహాలం

పూసపాటిరేగ, నవంబర్ 24, మేజర్‌న్యూస్





మండలంలోని చింతపల్లి సముద్రతీరంలో పర్యాటకుల సందడి కోలాహాలంగా మారింది. కార్తీక మాసం మూడో ఆదివారం కావడంతో ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు సెలవు దినం కావడంతో ఆటవిడుపు కావడంతో పర్యాటకులు చింతపల్లి తీరానికి పోటెత్తారు. చిన్నారుల నుంచి పెద్దవారు వరకు ఆడ మగ అన్న తేడా లేకుండా సముద్ర కెరటాలలో స్నానాలు చేస్తూ తన్మయత్వంతో ఉప్పొంగిపోయారు.శ్రీకాకుళం, విజయనగరం ఉమ్మడి జిల్లాల నుంచి వేలాదిమంది తరలి రావడంతో ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాలైన కందివలస సాయి స్తూపం, గోవిందపురం ముక్తినాథ్ పుణ్యక్షేత్రాలు పర్యాటకులు సందర్శించగా, మరోవైపు చింతపల్లి సముద్ర తీరం పర్యాటకలతో కిటికీటలాడింది. ఆటపాటలతో సముద్ర స్నానాలతో పర్యాటకలు పునీతమవగా పోలీసులు వారిని అదుపు చేసేందుకు నాన్న ఇబ్బందులు పడాల్సి వచ్చింది.గతంలో కార్తీక మాసంలో వచ్చిన ప్రమాదాలను ముందుగానే ఊహించిన పోలీసులు ఎస్సై దుర్గాప్రసాద్ పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసి తీసుకున్నారు.

# టెక్కలి పోలీస్ స్టేషన్‌లో జనసేన సోషల్ మీడియాపై ఫిర్యాదు

### :దివ్వల మాధురి



టెక్కలి, నవంబర్ 24, మేజర్‌న్యూస్

టెక్కలికి చెందిన వైఎస్ఆర్సిపి నేతలు దివ్వల మాధురి జనసేన సోషల్ మీడియా పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాద చేశారు. అనంతరం మాధురి మాట్లాడుతూ జనసేన నేతలు సోషల్ మీడియా కన్వీనర్లు వైఎస్ఆర్సిపి నేతల పైన ,ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, నా పైన గత కొంతకాలంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. హెూమ్ మినిస్టర్ అనిత సోషల్ మీడియా పరంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ఫిర్యాదు చేయడం జరిగింది.పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన క్రమంలో గందరగోళం నెలకొంది. పార్టీ శ్రేణులతో కలిసి ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఆమెను టెక్కలి పోలీస్ స్టేషన్ గేటు వద్ద పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులతో వాదించారు.సోషల్ మీడియాలో తనపైన అసభ్యకరమైన ట్రోల్స్ చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని ఆమె సీఐ విజయ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు.

# పట్టుశాలి సమస్యలు పరిష్కరించేందుకు కృషి

### శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, నవంబర్ 24, మేజర్‌న్యూస్



పట్టుశాలి సామాజిక వర్గ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. తోటపాలెంలోని వెంకన్నగారి తోటలో నిర్వహించిన పట్టణ పట్టుశాలి సంక్షేమ సంఘం వారి కార్తీక మాస వనభోజన మహెూత్సవంలో ఎమ్మెల్యే శంకర్ ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామాజికవర్గ ప్రతినిధులు ఎమ్మెల్యేను దుశ్శాలువతో సత్కరించి పూలమాలతో అభినందించారు. పట్టుశాలిలంతా ఐక్యంగా ఉంటూ తమ సమస్యలు పరిష్కరించు కోవాలని సూచించారు. ఐక్యంగా ఉంటే సామాజికవర్గం అభ్యున్నతి, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పట్టుశాలి సామాజిక వర్గ ప్రజలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని వారికి ఏ సహాయం ఉన్నా తనను నేరుగా కలవచ్చునని శంకర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పట్టుశాలి సామాజికవర్గ ప్రతినిధులు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 108 ఉద్యోగులు సమ్మె సైరన్ మోగనుంది

### 25 నుండి 108 ఉద్యోగులు సమ్మె బాట





టెక్కలి, నవంబర్ 24, మేజర్‌న్యూస్

108 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం టెక్కలి 108 సిబ్బంది నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ 108 వ్యవస్థను నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని, గతంలో వున్న జీవో నెంబర్ ఎం.ఎస్ 49 పునరుద్ధరించాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 నుండి సమ్మె బాట పడుతున్నట్లు తెలియజేసారు. టెక్కలి 108 సిబ్బంది పాల్గొన్నారు.

# తెలగ కులస్తులను బీసీలో చేర్చాలి



ఆమదాలవలస, నవంబర్ 24, మేజర్‌న్యూస్

సామాజికంగా ఆర్థికంగా వెనకబడి ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురవుతున్న తెలగ కులస్తులను బీసీల జాబితాలో చేర్చాలని ఉత్తరాంధ్ర తెలగ సంక్షేమ సంఘం నాయకులు పల్లంటి వెంకట రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆదివారం పురపాలక సంఘ పరిధిలోని మన్నయ్యపేట ఉద్యానవనంలో ఏర్పాటు చేసిన తెలగ కులస్తుల ఆత్మీయ సదస్సును బోడెం భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన.ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఈ విషయంలో చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ సాధన సమితి ఉత్తరాంధ్ర జేఏసీ ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలగ సంఘం ప్రతినిధులు రొక్కం సూర్యప్రకాశరావు అత్తులూరి మురళీమోహన్ చనమల ప్రసాదరావు మెండదల రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంలో రికార్డుల గది ప్రక్షాళన



తెర్లాం, నవంబర్ 24, మేజర్‌న్యూస్

తహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రికార్డుల గది ఆదివారం తహశీల్దారు జి. హేమంత్ కుమార్ ప్రక్షాళన చేశారు. గత 1980 వ సంవత్సరంలో అప్పటి తహశీల్దారు వారు ప్రక్షాళన చేయగా 1994లో అప్పటి తహశీల్దారు అబ్దుల్ ఘని ప్రక్షాళన చేయగా మరల 2024 నవంబరు 24న తహశీల్దారు హేమంత్ కుమార్ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ఒకప్పుడు బొబ్బిలి తాలూకా ఉన్న సమయంలో అపటి రికార్డులు కూడా మరల 1983 లో దివంగ త నేత స్వర్గీయ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఏర్పాటు చేసిన మండలాలు ఏర్పాటు జరిగిన సంగతి తెలిసిందే. ఆనాటినుంచి ముఖ్యమైన సమాచారం తో పాటు ప్రభుత్వ భూములు రైతుల భూ వివరాలు అన్ని రకాల రికార్డులు నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన గదిని తహశీల్దారు హేమంత్ కుమార్ ప్రక్షాళన చేశారు. ఈ సందర్భంగా అన్ని రికార్డుల పరిశీలించి కావాల్సిన .ముఖ్యమైన సమాచారం కలిగిన వాటిని పొందు పరిచారు. కార్య క్రమంలో ఆయనతో పాటు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద ఎత్తున ఎగుమతులు కోసం అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్

విశాఖపట్నం, నవంబర్ 24, మేజర్‌న్యూస్

అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ ప్రోగ్రామ్‌లో ఉన్న భారతీయ ఎగుమతిదారులు వార్షిక బ్లాక్ ఫ్రైడే, సైబర్ మండే (బిఎఫ్ సిఎం) సేల్ ఈవెంట్‌లో మిలియన్ల కొద్దీ 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు ప్రదర్శించడానికి సిద్ధంగా ఉన్నారని అమెజాన్ ప్రకటించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ సంవత్సరం, కస్టమర్‌లకు గత సంవత్సరం కంటే ఎక్కువ రోజులు షాపింగ్ చేయడానికి అవకాశం ఉంటుందని . నవంబర్ 21న ప్రారంభమై డిసెంబర్ 2న ముగిసే ఈ సేల్ ఈవెంట్ కోసం భారతీయ ఎగుమతిదారులు అమెజాన్ యొక్క గ్లోబల్ మార్కెట్‌ప్లేస్‌లలో 50,000కి పైగా కొత్త ఉత్పత్తులను విడుదల చేశారన్నారు. ప్రపంచవ్యాప్తంగా అమెజాన్ కస్టమర్‌లు హెూమ్, కిచెన్ తో సహా అనేక రకాల ఉత్పత్తులను షాపింగ్ చేయగలరన్నారు.

# మల్లి పివిటిజి ని డి డి అన్న దొర ఆకస్మికంగా విజిట్

### ప్రిన్సిపాల్, డిప్యూటీ వార్డెన్‌లు మెనూపై పీఓకు ఫర్యాదు డిడి అన్నదొర

సీతంపేట, నవంబర్ 24, మేజర్‌న్యూస్



పీవీటిజి గురుకులం మల్లి పాఠశాలను డిడిఅన్నదొర ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం క్రింద పూరి ఇవ్వవలసి ఉండగా అన్నం పెట్టారు. శనివారం ఇడ్లీ పెట్టవలసి ఉన్నప్పటికీ ఫలహారం పెట్టారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సక్రంగా పెట్టడం లేదుదని విద్యార్థులు తెలియజేశారు. సందర్శన సమయంలో ప్రిన్సిపాల్ గానీ , డిప్యూటీ వార్డెన్ గానీ అందుబాటులో లేరు. పై విషయం ఐటిడిఏ పీఓ వారికి నివేదిక అందజేయడం జరిగింది. ప్రక్కనే ఉన్న సి ఈ ఓ ని కూడా సందర్శించడమైనదని అచ్చట మెనూ ప్రాకారం పూరీ ఇడ్లీ మరియు చికెన్‌అన్నీ సక్రమంగా పెడుతున్నారు తన పరిశీలనలో వెల్లడయ్యింది నిర్వహణ సంతృప్తికంగా ఉన్నదని డిడి అన్నదొర తెలియజేశారు.

# పేకాట శిబిరంపై దాడులు

### పోలీసుల అదుపులో 24 మంది

టెక్కలి, నవంబర్ 24, మేజర్‌న్యూస్

స్థానిక పాండవ మెట్ట ప్రాంతంలోని పేకాట స్థావరాలపై పోలీసులు తమకు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. మొత్తం 24మందిని పేకాట ఆడుతుండగా అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి 1,34,150 రూపాయిలును స్వాధీనం చేసుకొని. టెక్కలి పోలీసులు కేసు నమోదు చేశారు.





# జియమ్మవలస మండలంలో ఫీల్డ్ అసిస్టెంట్లు నియామకం

కురుపాం, నవంబర్ 24, మేజర్‌న్యూస్



కురుపాం నియోజకవర్గం జియమ్మవలస మండలంలో ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలుశ్రీమతి లితోయక జగదీశ్వరిలి గారు నియామక పత్రాలను శిఖబడి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్ర తరుణ్ కుమారు ,జిఎంవలస గ్రామం ఫీల్డ్ అసిస్టెంట్ లచ్చిరెడ్డి దినేష్ కుమార్ కి అందజేశారు. మండల లిఎంపీపీ బొంగు సురేష్‌లి గారు, రాష్ట్ర కార్యనిర్వహణ కమిటీ కార్యదర్శి లిదత్తి లక్ష్మణ్ గారులి, టిడిపి సీనియర్ నాయకులు దాసరి రామారావునాయుడు గారు, లంక గోపాలం గారు, మాజీ సర్పంచ్ జగన్నాథం గారు టిడిపి నాయకులు గురు ప్రసాద్ ,సింహాచలం , బాబి, రాంబాబు, సీతాపతి, మాధవ నాయుడు, దత్తి వెంకట్ నాయుడు మరియు టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# 26న జరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి



శ్రీకాకుళం, నవంబర్ 24 , మేజర్‌న్యూస్

కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26న జరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని కార్మిక,రైతు సంఘాలు నాయకులు పిలుపునిచ్చారు. నవంబర్ 26న జరిగే కలెక్టరేట్ ధర్నా జయప్రదంకై ఆల్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీని ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోహనరావు జెండా ఊపి ప్రారంభించారు. బైక్ ర్యాలీ అంబేద్కర్ జంక్షన్ నుండి ఏడు రోడ్ల కూడలి, పాత బస్టాండ్, సూర్యమహల్ జంక్షన్ మీదుగా కాంప్లెక్స్ వరకు జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సి.హెచ్.అమ్మన్నాయుడు, ఎస్.కె.ఎమ్ కన్వీనర్ తాండ్ర.ప్రకాష్ అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి సన్నంశెట్టి.రాజశేఖర్, మాట్లాడుతూ కేంద్రంలో బిజేపి సంకీర్ణ ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి విధానాల్లో మార్పు లేదని అన్నారు. కుక్కతోక వంకరని మరోసారి మోడీ ప్రభుత్వం రుజువుచేసుకుందని విమర్శించారు. ఎన్డీఎ లో భాస్వామిగా ఉన్న తెలుగుదేశం, జనసేన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అదే విధానాలను అమలుచేస్తున్నాయని అన్నారు. సర్వ సంపదలు సృష్టించేది కార్మికవర్గం. ప్రజలకు తిండిపెట్టేది రైతాంగం. కాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి వ్యతిరేకంగా కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయి. గత 10 ఏళ్ళలో కేంద్రబిజేపి కార్పొరేట్లకు రూ. 19.28లక్షలకోట్లు రుణమాఫీ, పన్నురాయితీ, ప్రోత్సాహాల పేరుతో ప్రజల ధనాన్ని దోచిపెట్టిందని అన్నారు. విశాఖస్టీల్ ప్లాంట్ తో సహా భారీపరిశ్రమలు, గనులు, సముద్రతీరాన్ని కారుచౌకగా కార్పొరేట్లకు బిజేపిప్రభుత్వం కట్టబెడుతున్నదని అన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నీ ప్రైవేటుకు అమ్ముతాం లేదా మూసివేస్తాం అనే విధానాన్ని బిజేపి అమలుచేస్తున్నదని దుయ్యబట్టారు. ఈ సంవత్సరం బడ్జెట్లో 500 ప్రైవేటు కంపెనీలకు యాజమాన్యం ఇవ్వవల్సిన జీతాలు కేంద్ర ప్రభుత్వమే ఇంటర్న్ షిప్ పేరుతో కార్మికుడికి నెలకు రూ. 5వేలు ప్రోత్సాహాలను అమలుచేస్తున్నది. కార్మికులకు నెలకు ఇవ్వవల్సిన రూ.26వేల కనీసవేతనాన్ని ఇవ్వడంలేదు. గత 10 సం౹౹లు నుంచి కనీస వేతనం ఏమాత్రం పెంచలేదు. కాని ధరలు రెట్టింపుగా పెరిగాయి. సుప్రీంకోర్టు చెప్పినా అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నభోజన స్కీం కార్మికులను 'కార్మికులుగా' గుర్తించడంలేదు. కార్మికులు ఎంత కాలం పనిచేసినా పర్మినెంట్ చేయడం లేదు. కడుపుమండి కార్మికులు తిరగబడతారని 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా కేంద్రం మార్చింది. స్వాతంత్ర్యం ముందునుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల సారాన్ని పిండి కార్మికులను బానిసలుగా పనిచేయించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రచేస్తున్నాయి. 2021లోబరైతాంగ చారిత్రాత్మక పోరాట ఫలితంగా మూడు రైతు నల్ల చట్టాలు రద్దుఅయ్యాయి. కాని డా?స్వామి నాధన్ సిఫార్సు ప్రకారం రైతులకు సిం2ం50% సుత్రాన్ని అమలు చేయడంలేదు. లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఉపాధి పథకానికి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడిచి ఈ సంవత్సరం 6 కోట్ల మంది లబ్ధిదారులను తగ్గించింది. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి కార్మికవర్గాన్ని చీల్చాలని బిజేపి, ఆర్ఎస్ఎస్ నిరంతరం ప్రయత్నిస్తున్నాయి. కార్మిక హక్కులు కాలరాసే దుర్మార్గమైన 4 లేబరు కోడ్లను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేసారు. విశాఖస్టీల్ ప్రైవేటీకరణను ఆపాలని కోరారు. కార్పొరేట్ పన్ను గతంలో ఉన్న 32% కు అత్యంత ధనికుల సంపద మరియు వారసత్వ పన్నుల పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా జిల్లా అధ్యక్షులు పొందూరు చంద్రరావు, పివోడబ్లూ జిల్లా అధ్యక్షులు ఎస్.కృష్ణవేణి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.సూరయ్య, నగర కన్వీనర్ ఆర్.ప్రకాశ్ నాయకులు, పి.గోపి, ఎమ్.రమణ, కేదారీశ్వరరావు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామంలో ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు

మెలియాపుట్టి, నవంబర్ 24, మేజర్‌న్యూస్



మెలియాపుట్టి మండలం సవరకుడ్డబ గ్రామంలో ఆదివారం ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. టెక్కలి ఎక్సైజ్ సీఐ మీరా సాహెబ్ ఆధ్వర్యంలో సిబ్బంది ముమ్మర దాడులు నిర్వహించగా 500 లీటర్ల బెల్లం ఊట తో పాటు 20 లీటర్ల నాటుసారా స్వాదీనం చేసుకుని ధ్వంసం చేసినట్లు సీఐ తెలిపారు. సారా తయారీకి ఉపయోగించిన డ్రమ్ములు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరితో పాటు ఎక్సైజ్ ఎస్ఐ పీ.సత్యనారాయణమూర్తి,సిబ్బంది ఉన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

కోటబొమ్మాళి, నవంబర్ 24, మేజర్‌న్యూస్

మండలం జాతీయరహదారి హరిశ్చంద్రపురం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాధంలో మండలం కస్తూరిపాడు పంచాయతీ గంగుపేట గ్రామానికి చెందిన కోనారి శిమ్మయ్య (72) ఆదివారం తెల్లవారు జామున మృతి చెందాడు. శిమ్మయ్య గత రెండేళ్ళుగా మతిస్థిమ్మితం లేక రోడ్డు పై సంచరిస్తున్నాడు. అయితే యదావిధిగా శిమ్మయ్య జాతీయ రహదారి పై నరసన్నపేట నుంచి టెక్కలి వైపు వెలుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాధం జరిగింది. ఈ ప్రమాధంలో శిమ్మయ్య తలతోపాటు అవయవాలు గుర్తించలేని విధంగా నుజ్జునుజ్జు అయ్యాయి. శిమ్మయ్యకు ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అయితే కుమారుల్లో పెద్ద, రెండువ, మూడువ కుమారులు అప్పారావు, మల్లేష్, సింహాచలంలు నెల్లూరుతో కూలీ పనులు చేసుకుంటున్నారు. నాల్గొవ కుమారుడు విశాఖలో పని చేస్తున్నారు. ఐదవ కుమారుడు గ్రామంలో ఉండగా కుమార్తె పోలాకి మండలం వనవిష్ణుపురంలో ఉంటుంది. అయితే ఐదువ కుమారుడు అనందరావు కుమార్తె పోషణలో ఉండేవారు, రెండేళ్ల నుంచి ఎవరికి చేతికి చిక్కక మతిస్థిమ్మత లేకపోవడంతో కుటుంబసభ్యులు ఎవరి విధుల్లో వారు ఉంటేవారు. గంగుపేట ఉన్నకుమారుడు ఆనందరావుకు తెలిసిన కొందిమంది తన తండ్రి రోడ్డు పమ్రాధంలో మృతి చెందినట్లు సమాచారం ఇవ్వటంతో ఈ మేరకు పరిశీలించి వచ్చిన ఆనందరావు స్తానిక పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ కేసు నమోదు చేసి , మృతదేహాన్ని పోస్టుమార్థం నిమిత్తం స్థానిక ప్రభుత్వం ఆసుపత్రికి తరలించి ధర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఘనముగా సాయి గణేష్ జన్మ దినోత్సవ వేడుకలు

మెలియాపుట్టి, నవంబర్ 24, మేజర్‌న్యూస్



పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తనయుడు డాక్టర్ సాయి గణేష్ జన్మదినోత్సవ వేడుకలు మెలియాపుట్టి మండలంలో పలు గ్రామాలలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మెలియాపుట్టి మండలం వసుంధర గ్రామంలో మాజీ ఎంపీపీ, టిడిపి నాయకులు సలాన మోహన రావు ఆధ్వర్యంలో జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ టిడిపి నాయకులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సలాన హరిచంద్రుడు, గిరిధర్ మాస్టారు ,వెంకటరావు తదితరులు ఉన్నారు.

# హృద్యంగా ... 'హేరంబ' నృత్యోత్సవం



విశాఖపట్నం, నవంబర్ 24, మేజర్‌న్యూస్

నిపుణుల కూచిపూడి నాట్య కచేరీలు నయనమనోహరంగా సాగాయి. రసజ్ఞుల నీరాజనాలందుకున్నాయి. ఆదివారం సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో నగరరానికి చెందిన నాట్యసన్నిధాలయ నృత్య సంస్థ ఆధ్వర్యాన హేరంబ డ్యాన్స్ ఫెస్టివల్– 2024 మనోరంజకంగా జరిగింది. యువ కూచిపూడి నాట్యాలయ వ్యవస్థాపకురాలు సన్నిధ రాజసాగి సారధ్యంలో జరిగిన ఈ కూచిపూడి సంప్రదాయ నృత్యోత్సవం చరిత్రలో చెరగని గుర్తులు మిగిల్చింది. నగరానికి చెందిన డాక్టర్ వెంపటి చినసత్యం కూచిపూడి కళాక్షేత్ర విద్యార్థి గణేశ స్తుతితో ప్రదర్శనలకు శ్రీకారం చుట్టారు ఆతర్వాత వారి బృందం హరిరారు మూర్తి పర్యవేక్షణలో చక్కటి సమన్వయంతో ప్రదర్శనల్చి రసజ్ఞతల హర్షధ్వానాలందుకుంది. నాట్యసన్నిధాలయ విశాఖ బృందం మోహినీ భస్మాసుర నుంచి దశావతారాలు అంశాన్ని చక్కగా ప్రదర్శించి ఆహూతుల హర్షధ్వానాలందుకుంది. చెన్నై నగరానికి చెందిన శివమోహన డ్యాన్స్ స్కూలు విద్యాధినాలు పిల్లోద శబ్దం రామసేతు ... అన్నము చార్యాకృతి అమడల ప్రదర్శనలలో తమ నృత్య నైపుణ్యాలను చక్కగా ప్రదర్శించింది. హైదరాబాద్ కు చెందిన లాస్యకల్ప బృందం పిల్లాడ కల్యాణం నుంచి ఓ రసవత్తర ఘట్టాన్ని అరిష్కరించింది ఫెస్టివల్ డైరెక్టర్ సన్నిధ ఈ సందర్భంగా మాట్లాడుతు నిపుణుల చేత ప్రదర్శనలిప్పించడం ద్వారా వర్ధరాన కళాకారుల్లో స్ఫూర్తి నిపాలనే సదాశయంతో ఈ ఉత్సవానికి రూపకల్పన చేశామన్నారు. ఈ తరహా ఉత్సవాలు మన ప్రాచీన సాంస్కృతిక వారసత్వానికి నవ జవసత్వాలిస్తాయని మ్యు అతిథిగా కాజరైన లారస్ ల్యాబ్స్ ముఖ్య కార్యనిర్వాణాధికారి డాక్టర్ డాక్టర్ సత్యనారాయణ అన్నారు. ఉత్సవ నిర్వహణ అమెకు తొలిసారే అయినా నంతో సమర్థవంతంగా అనుభవజ్ఞులైన వారిలో నిర్వహించిన తీరును అతిధులు ప్రశంసించారు. కృతులకనుగుణమైన హావభావాలతో నాట్య కచేరీని ఆద్యంతం రక్తి కట్టించిన కళాకారులన్ని అభినందించారు. సనాతన సంప్రదాయాలను ఒడిసిపట్టి అపురూపంగా ప్రదర్శించిన వారి నైపుణ్యాలు రసజ్ఞులైన ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. గౌరవ అతిధులుగా మీండి కళాభారతి కార్యదర్శి జీఆర్కే ప్రసాద్( రాంబాబు) అధ్యక్షులు ఎంవీసీలన్ రాజు, ద డ్యాన్స్ ఇండియా ఆంగ్ల మాసపత్రిక సంపాదకులు బత్తిన రంగ విక్రమ్ కుమార్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నృత్యవిభాగాలలో గాత్ర నిపుణుడిగా పని చేస్తున్న డీవీస్వీ శాస్త్రి' కూచిపూడి కళాక్షేత్ర ప్రిన్సుల్ హరిరామమూర్తి సభలో మాట్లాడారు.

# అపరాలు సస్యరక్షణ యాజమాన్యంపై అవగాహన



బాడంగి, నవంబర్ 24, మేజర్‌న్యూస్

రేజేరు గ్రామంలో ఆదివారం ఎంపిఏకే శిరీష ఆదేశాల మేరకు వ్యవసాయ సహాయకులు వాడాడ సాయి కుమార్ అపరాలలో సస్య రక్షణ యాజమాన్యం మీద ఆ గ్రామ సచివాలయ పరిధిలోని రైతులుకి అవగహన కల్పించి రైతులు పొలాల్లో పురుగుమందులు పిచికారీ చేపించారు. ఆయనప్రస్తుతం మొదటిదశ పురుగులు అపరాలు పంటలో ఆకుల పై కన్నాలు చేసి నష్టం కలిగించడం జరుగుతుంది అని దీనికి కారణమైన పచ్చపురుగు, ఆకు చిత్త పురుగు నివారణకి క్లోరోపైరిఫాస్ -2-2.5 ఎమ్ ఎల్ లీటర్ నీటికి, లేదా మోనోక్రోటోఫాస్ -1.6 ఎం ఎల్ లీటర్ నీటికి కలిపి ఎకరానికి 200లీటర్లు మందు ద్రావణం పిచికారీ చేయాలనీ తెలిపారు. దీనితో పాటు అపరాలు పంట ఎదగడానికి మరియు పోషకాలు పంటకి అందడానికి 19-19-19 ( ఎన్ పి.కె)లీటర్ నీటికి 5గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేయడం వల్ల పంట ఎదుగుదల బాగుండి అపరాలు దిగుబడి 50-60కిలోలు పెరుగుతుంది అని తెలియజేశారు కావున రైతులు అపరాలు పంటలో సస్య రక్షణ యాజమాన్యం తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు.

# అదుపుతప్పి లోయలో బోల్తా పడిన ద్విచక్ర వాహనం

## - భార్య భారతి స్పాట్ లోనే మృతి



సీతంపేట, నవంబర్ 24, మేజర్‌న్యూస్

ఏజెన్సీ అందాలు తిలకిద్దామని భార్యాపిల్లలు తో సరదా గా గడపాలని ఇపుడిప్పుడే అందాలకు నిలయ మైన ఆడలి వ్యూ పాయింట్ కు చేరుకొని సరదాగా భార్యాపిల్లలుతో తిరుగుప్రయాణంలో టూ వీలర్ అదుపుతప్పి లోయలో పడ్డంతో భార్యకు తల పై బలమైన దెబ్బ తగలడం తో అక్కడ కక్కడే మృతి చెందింది. సమాచారం తెలుసు కున్న సీతంపేట ఎస్ ఐ అమ్మన్నారావు, పోలీస్ లు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నా రు. వివరాలు ఇలా ఉన్నాయి.ఆడలి యు పాయింట్ ఘాట్ రోడ్డు వద్ద అదుపుతప్పి ద్విచక్ర వాహనం లోయలో పడిపోవడంతో పాలకొండ ఇందిరా నగర్ కాలనీకి చెందిన భారతి తన భర్త ఇద్దరు పిల్లలతో ఆదివారం సెలవు దినం కావడంతో పర్యటక ప్రాంతమైన ఆడలియూ పాయింట్‌ను సందర్శించడానికి ద్విచక్ర వాహనంపై వెళ్లారు. తిరిగి ప్రయాణంలో ఘాట్ రోడ్డు దిగుతుండగా వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రక్కనే లోయలో బోల్తా పడింది వెనక కూర్చున్న భార్య భారతి రోడ్డుపై పడిపోవడంతో తలకు బలమైన గాయాలు తగిలి ప్రమాద సంఘటనా స్థలంలోనే మృతి చెందింది. తీవ్ర గాయాలు పాలైన వారికి పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ సమాచారం తెలుసుకున్న సీతంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్రకొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడుకు ఘన స్వాగతం



బాడంగి, నవంబర్ 24, మేజర్‌న్యూస్

విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్‌లో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్‌గా బాడంగి మండలం కోడూరు గ్రామానికి చెందిన కొల్లి అప్పలనాయుడు ఈనెల 21వ తేదీన ప్రమాణస్వీకారం చేసి ఆదివారం తన స్వగ్రామానికి తిరిగి వచ్చిన సందర్భంగా గ్రామ ప్రజలు టిడిపి పార్టీ గ్రామ కార్యకర్తలు అభిమానులు ఆయనకు తిలకందుద్ది హారతి ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు తమ నాయకుడు నిగర్వి నిరాడంబరుడు కార్యదీక్షపరుడు అని ఆయనను పలువురు అభినందించారు ఈ సందర్భంగా పార్టీ కూటమి అధిష్టానమునకు మరియు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బేబీ నాయన, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మం నాయుడు, లు కు కృతజ్ఞతలు తెలిపారు వారి సహాయ సహకారాలతో కోడూరు గ్రామం అభివృద్ధి,రాష్ట్రంలో కొప్పుల వెలమల సమస్యల పరిష్కారంతోపాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యాపరంగా ఎదిగేలా తన వంతు కృషి చేస్తానని కొల్లి అప్పలనాయుడు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎల్ సత్యం, ఎంపీటీసీ ప్రతినిధి మరిపి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో మోడీ విధానాలను ప్రతిఘటించండి

## - రైతు, కార్మిక సంఘాల ఆటో ప్రచారం



రామభద్రపురం, నవంబర్ 24, మేజర్‌న్యూస్

బొబ్బిలి ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ నుండి ప్రదర్శనలో కార్మికులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొవాలని ఆటో ప్రచారం జండా వీధి సెంటర్ నుండి ప్రారంభించడం జరిగింది. సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకర్రావు మాట్లాడుతూ సర్వసంపదలు సృష్టించేది కార్మిక వర్గం, ప్రజలకు తిండి పెట్టేది రైతాంగం. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి వ్యతిరేకం కార్పొరేట్లు పెట్టుబడిదారులకు అనుకూలం గత10ఏళ్లలో కేంద్ర బిజెపి కార్పొరేట్లకు 19.28 లక్షల కోట్లు రుణమాఫీ, పన్ను రాయితీ ప్రోత్సాహాలు పేరుతో ప్రజలు ధనాన్ని దోచు పెట్టింది అన్నారు. నాయకులు శ్రీనివాస రావు మాట్లాడుతూ దుర్మార్గమైన 4లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర సామాజిక సంక్షేమ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంక్షేమ సంఘం నాయకులు వేమిరెడ్డి లక్ష్మీనాయుడు మాట్లాడుతూ రైతులు పండించే పంటకి గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్రంలో స్మార్ట్ విద్యుత్ మీటర్లు బిగించొద్దని డిమాండ్ చేశారు. ఐ ఎన్ టి యు సి నాయకులు మువ్వల శ్రీనివాసరావు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలు అదుపు చేయాలని విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. గోపాల్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పని ఎత్తివేయాలని చూస్తుంది ఉపాధిహామీ కూలీలందరూ అడ్డుకోవాలని అన్నారు. కనీస ఈపీఎస్ పెన్షన్ 9000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 26 బొబ్బిలి ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ నుండి ప్రదర్శనలో రైతులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ప్రచారంలో కోరారు 4 మండలాల్.

# అధైర్యపడవద్దు అండగా ఉంటాం..

## - చెరకు రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే రమణమూర్తి



నరసన్నపేట, నవంబర్ 24, మేజర్‌న్యూస్

అగ్నిప్రమాదంలో చెరకు పంట కోల్పోయిన రైతులు అధైర్య పడవద్దు అని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారిని అన్ని విధాలాగా ఆదుకుంటామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హామీ ఇచ్చారు. నరసన్నపేట మండలం కిల్లాం, పోలాకి మండలం కొల్లివలస గ్రామాల్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా చెరుకు పంట ఖాళీ బూడిదైన విషయం తెలిసిందే. సంబంధిత రైతులను ఆదివారం ఎమ్మెల్యే పరామర్శించి అగ్ని ప్రమాద కారణాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఆర్.బి రామన్న, భైరి గోవిందరావు,భైరి సింహాచలం, భైరి నర్సునాయుడు, మెండ రాజారావు, మెండ వాసు, మెండ పద్మలను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో నరసన్నపేట, పోలాకి మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్ మిరియాపల్లి వెంకటప్పలనాయుడు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భైరి భాస్కరరావు , సర్పంచ్ ఆర్ బి రామన్న గారు,భైరి సుందరరావు ,సాధు రాజున్నాయుడు ,పొదిలాపు వేణుగోపాలరావు , ధర్మాన గణపతి రావు , కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# నేడు వీధి కుక్కలకు నివారణ టీకాలు

ఆమదాలవలస, నవంబర్ 24, మేజర్‌న్యూస్

వీధులలో సంచరించే కుక్కలకు రేబిస్ నివారణ టీకాలు వేయడం జరుగుతుందని పశు సహాయ సంచాలకులు డాక్టర్ ఆర్ ఆనందరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు మోణింగి వారి వీధిలో పశుసంవర్ధక శాఖ అధికారులు మున్సిపల్ కమిషనర్ వారి ఆధ్వర్యంలో వీధి కుక్కలకు పిచ్చికుక్క వ్యాధి ( రేబిస్ ) నివారణ టీకాలు వేయుటకు నిర్ణయించడమైనదని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మున్సిపల్ కమిషనర్ పశు సంవర్ధక శాఖ జిల్లా సంయుక్త సంచాలకులను సంప్రదించి పురపాలక సంఘం పరిధిలో ఉన్న వీధి కుక్కలకు యాంటీ రాబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించుటకు సహకరించాలని కోరారని తెలిపారు. పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ తక్షణమే స్పందించి వ్యాక్సిన్ మరియు సిరంజెస్, నీడిల్స్ అందుబాటులో ఉండేలా సమకూర్చుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. వ్యాక్సిన్ లను పశు సంవర్ధక శాఖ సమకూర్చుతుందని వీధి కుక్కలను పట్టి ఇచ్చే టీములను మాత్రం పురపాలక సంఘం అధికారులు ఏర్పాటు చేయాలని కోరారు. సుమారు 200 డోసుల వ్యాక్సిన్, 200 డిస్పోజల్ సిరింజెస్,200 నీడిల్స్ మరియు నలుగురు సిబ్బంది తో రెండు టీమ్ ల వేక్సినేటర్స్ను పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడ మైనదని సహాయ సంచాలకులు డాక్టర్ రోణంకి ఆనందరావు తెలిపారు. వార్డులలో ఉన్న కుక్కలు అన్నింటికి టీకాలు వేయడానికి పశుసంవర్ధక శాఖ సిద్ధంగా ఉన్నదని పురపాలక సంఘం అధికారులు కుక్కలను పట్టుకునే సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## రహదార్ల ప్రక్కన గుంపుగా పెరిగిపోయిన

# పిచ్చి మొక్కల కారణంగా ప్రమాదాలు

లక్కవరపుకోట, నవంబర్ 24, మేజర్‌న్యూస్

మండలములోని పలు గ్రామాలకు వెళ్లే రహదార్లు ప్రక్కన రోడ్డు పొడుగునా పిచ్చి మొక్కలు గుంపులుగా పెరిగిపోయి రోడ్డు సగం మూసుకుపోయి కిలోమీటర్ రాళ్ళూ కనిపించక పోవడము అలాగే టర్నిన్గ్లు వద్ద ఎదురుగ వచ్చే వాహనాలు మనుసులు కనిపించక పోవడముతో ఇప్పటికి ఎన్నో ప్రమాదాలు జరిగి ఎందరో ప్రాణాలు కోల్పోతున్న సంగటనలు మనము నిత్యమూ చూస్తూనే వున్నాము దీనికి కారణం రోడ్డు ప్రక్కన పెరిగి పోతున్న పిచ్చి మొక్కలను పొదలను అధికారులు ఎప్పటి కప్పుడు తొలగించక పోవడమే ప్రధాన కారణమూ అని ప్రజలు ఆరోపిస్తున్నారు రోడ్లు ఎంత వరకు ఉందొ తెలియక ఎదురుగ వచ్చే వాహనాలకు దారి ఇచ్చే క్రమంలో ఈ పొదల చాటున వున్న రాళ్లను గుద్దుకోవడమో లేదా గోతుల్లోకి వాహనాలు జారిపోవడమో జరిగి ప్రమాదాల బారిన పడుతున్నారు విశాక అరకు ప్రధాన రహదారి ఎల్ కోట కొట్యాడ ఆర్ అండ్ బి రోడ్డు ఇతర గ్రామాలను కలిపే స్టేట్ రహదారులు ప్రక్కన ప్రతి చోట ఇలా పిచ్చి మొక్కలు పొదలు పెరిగిపోయాయి వెంటనే అధికారులు స్పందించి ఈ మొక్కాలను పొదలను తొలగించి రహదార్లు వాహన దారులకి సురక్షితంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి ఎప్పుడో అధికార్లకు నచ్చినప్పుడు లేదా ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయాక కాకుండా ప్రజలకు ఇబ్బంధి రాకుండా ముందుగా చర్యలు తీసుకోవడము అధికారులు నాయకుల కర్తవ్యంగా గుర్తెరిగి విధులు నిర్వహిస్తే అందరికి మంచి జరుగుతుంది.

# కర్లెమ్మ పంచాయతీలో సిసి రోడ్లు నిర్మాణం ప్రారంభించిన సర్పంచ్

కొత్తూరు, నవంబర్ 24, మేజర్‌న్యూస్





కొత్తూరు మండలం కర్లెమ్మ పంచాయితీ యన్ యన్ కాలనీ నాల్గవ వార్డులో సి సి రోడ్డు నిర్మాణం పనులను సర్పంచ్ యల్ భగవాన్ దాసు నాయుడు ప్రారంభించారు. 3.5 లక్షలు రూపాయల వ్యయంతో సి సి రోడ్డు నిర్మాణం పనులు శర వేగంగా జరుగు తున్నాయి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఎద్దు దాసు నాయుడు, మాజీ సర్పంచ్ పడాల వెంకట కృష్ణ, సొంట్యా న రాజారావు, ఎద్దు శ్రీను, టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత,క్రమశిక్షణ, సేవ ఎన్సీసీ ధ్యేయం




నరసన్నపేట, నవంబర్ 24, మేజర్‌న్యూస్

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నరసన్నపేట ఎన్సిసి విభాగం ఆధ్వర్యం లో ఆదివారం ఎన్సిసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛసేవ కార్యక్రమంలో భాగంగా కళాశాల మైదానంలోని స్ఫూర్తి దాతల విగ్రహాలను శుభ్రపరచడం, పాఠశాల పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమాలను నిర్వహించారు. ఐక్యత,క్రమశిక్షణ, సేవ నినాదాలతో ఎన్సిసి విద్యార్థులు దేశ సేవకు పునరంకితం కావాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడి వెంకట రావు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఎన్ఓ దంత లక్ష్మణరావు, పూర్వపు ఎన్సిసి సీనియర్ ఏఎన్ఓ సాయి శ్రీనివాస్, గర్ల్స్ ఎన్సిసి క్యాడెట్స్ కేర్ టేకర్ సిహెచ్ తులసి,పాఠశాల పీడీ కె. గణపతి రావు పాల్గొన్నారు.

## వైన్ షాపును తరలించాలని కోరుతూ

# మహిళలు శాంతియుతంగా ధర్నా



బొబ్బిలి, నవంబర్ 24, మేజర్‌న్యూస్

బొబ్బిలి మేదర బంధ జంక్షన్లో వైన్ షాప్‌ను తరలించాలని గత కొద్దిరోజులుగా మహిళలు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. అవద్దు అంటూ స్త్రీలందరూ నిలబడి శాంతియుతంగా ధర్నా చేయడం జరిగింది.

# గ్రంథాలయంలో చదవడం మా కిష్టం కార్యక్రమం



తెర్లాం, నవంబరు 24, మేజర్‌న్యూస్

స్థానిక గ్రంధాలయం లో ఆదివారం చదవడం మా కిష్టం అన్న కార్య క్రమం నిర్వహించారు. గ్రంథాలయ అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి అధ్వర్యంలో పిల్లలకు పుస్తక పఠనం వల్ల కలిగే ఉపయోగాలు వివరించారు. చిన్నతనం నుంచే పుస్తక పఠనం చేయాలని ఆయన కోరారు. అలాగే క్రాఫ్ట్ ఉపాధ్యాయులు కె విష్ణు పిల్లలకు పలు రకాల నీతి బోధనలు క్విజ్ పోటీలు నిర్వ హించారు. పురాణ ఇతిహాస కథలు రామాయణ భాగవతాలు వంటి పుస్తకాలను చదవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో వారితో పాటు పిల్లలు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గస్థాయి గణిత ప్రతిభా పరీక్ష

నరసన్నపేట, నవంబర్ 24, మేజర్‌న్యూస్





జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బోర్డు ) మండల స్థాయిలో మొదటి ఐదు స్థానాలు పొందిన విద్యార్థులకు ఆదివారం నియోజక వర్గస్థాయి గణిత ప్రతిభ పరీక్షను సిక్కోలు గణిత ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రతిభా పరీక్షలో సారవకోట, జలుమూరు, నరసన్నపేట, పోలాకి మండలాల్లో మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ హాజరైనారు. గత పది సంవత్సరాల నుండి సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 8,9, 10 తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో పందెం కోడిపుంజుల వేలం పాట


నరసన్నపేట, నవంబర్ 24, మేజర్‌న్యూస్

గత 20 రోజుల క్రితం వంశధార నది తీర ప్రాంతంలో కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం తెలుసుకొన్న నరసన్నపేట పోలీసులు దాడులు నిర్వహించి 8 పందెం కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నారు. కోర్టు ఉత్తర్వులు మేరకు నరసన్నపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో పందెం కోడిపుంజుల వేలంపాట ఆదివారం నిర్వహించారు. ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంపాటలో సుమారు 40 మంది వేలంపాటదారులు పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర 14,140 రూపాయలుకు వేలంపాట నిర్వహించగా 8 కోడిపుంజులకు గాను 25,560 రూపాయలను చెల్లించి పందెం కోడిపుంజులను వేరువేరుగా సొంతం చేసుకున్నారు. రెవెన్యూ అధికారులు, మీడియా సమక్షంలో ఈ వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాట నిర్వహణలో ఎ ఎస్ ఐ అశిరినాయుడు, హెడ్ కానిస్టేబుల్ దాలినాయుడు పోలీసులు పాల్గొన్నారు.



# ఘనంగా శిష్టకరణ సంఘం కార్తీక వన సమారాధన

ఆమదాలవలస, నవంబర్ 24, మేజర్‌న్యూస్



ఆమదాలవలస తాలూకా శిష్టకరణ సంఘం కార్తీక మాస వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం పురపాలక సంఘం పరిధిలోని నాలుగో వార్డ్ గేదెలవానిపేట జంక్షన్‌లో ఉన్న ఉమామహేశ్వర స్వామి ఆలయం వెనుక గల తోటలో కార్తీక వన సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రస్తుతం ఉన్న సంఘ సభ్యులనే మరో రెండు సంవత్సరాలు పాటు కొనసాగించడానికి 500 మంది శిష్టకరణ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు.సంఘ అధ్యక్షునిగా బి.వి.యస్.యన్.మూర్తి ప్రధాన కార్యదర్శిగా బలివాడ మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో 75 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులను జిల్లా అధ్యక్షుడు డబ్బీరు వాసు చేతుల మీదుగా సన్మానం చేశారు. అనంతరం పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంచం మీద మనిషి అనే హాస్య నాటిక అందరిని ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో శిష్టకరణ సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# సందర్శకులతో సీతంపేట ఏజెన్సీ కళ కళ

## - జలపాతాలు, పార్కులో సాహసకృత్యాలు





సీతంపేట, నవంబర్ 24, మేజర్‌న్యూస్

కార్తీకమాసం దాదాపు పూర్తి కావస్తున్న దృశ్యా ఆదివారం సీతంపేట ఏజెన్సీలో సందర్శకులతో కళకళ లడింది గోయిది, కూడ్డపల్లి జీడి తోటలుతో పాటు కొత్తూరు రోడ్డులు నున్న తోటలు, దోనుబాయ్ కువెళ్లే రోడ్ లోను సందర్శకులో వనభోజనాలు చేశారు. అలాగే ఆడలి వ్యూ పాయింట్, ఏ ద్వంచర్ పార్కు, మెట్టుగూడ జలపాతం, సున్నపుగెడ్డ జలపాతాలు టూరిస్ట్ లుతో సీతంపేట ఏజెన్సీ పులకరించి పోయింది. బోటుషికారు, ట్రెక్కింగ్ బ్రిడ్జి వాకింగ్,, ట్రై సైకిల్ వంటి సాహస కృత్యాలు, చిన్న పిల్లలకు ఆడుకొనేందు కు హంస లాంటి రైల్వే ట్రాక్, ఉయ్యాలలు, 5డి థియేటర్ వంటి ఎన్నో ఆకర్షణ అంశాలు తో టూరిస్తులు ఆనంద పరవసు లాయ్యారు. ఎటువంటి సంగతునులకు తావు లేకుండా స్థానిక ఎస్ ఐ అమ్మన్న రావు ఆధ్వర్యంలో పోలీస్ లు పర్యవేక్షణ చేశారు అలాగే హెూటల్స్, బెలూ న్స్, టీ టైం, నూడిల్స్, ఐస్ క్రీమ్ వంటి వ్యాపారస్థులు పరోక్షంగా లాభపడ్డారు.

# సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాలి

## - హిందూ ధార్మిక మహా సమ్మేళనంలో శ్రీకాకుళం, ఎచ్చెర్ల ఎమ్మెల్యేలు గొండు శంకర్, నదుకుదిటి ఈశ్వరరావు - ఘనంగా శ్రీ ఆనందాశ్రమం 19వ వార్షికోత్సవం



పొందూరు, నవంబర్ 24, మేజర్‌న్యూస్

నేటి సమాజంలో ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక, సేవాభావం అవసరమని, హిందూ ధర్మ పరిరక్ష ణకు పాటుపడాలని శ్రీకాకుళం, ఎచ్చెర్ల ఎమ్మెల్యేలు గొండు శంకర్, నదుకుదిటి ఈశ్వరరావు తెలిపారు. మండలంలోని కృష్ణాపురం గ్రామంలో ఉన్న శ్రీ ఆనందాశ్రమం 19వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన హిందూ ధార్మిక మహా సమ్మేళనంలో ఆదివారం వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు నేడు క్షణం తీరికలేని జీవితం గడుపుతున్నారని, ఎంత సేపు సంపాదించాలన్న ఆలోచన తప్ప ఎదుటవారికి సహాయపడడం మరిచి పోయారన్నారు. ఇటువంటి తరుణంలో ఆలయాల నిర్మాణం, పూజలు, సేవాకార్యక్రమాలతో కొందరిలోనైనా ఈ భావాలు అలవడతాయన్నారు. హిందూ ధర్మ పరిరక్షణలో సమాజహితం ఉంటుందని, ప్రతి ఒక్కరూ ధర్మ పరిరక్షణకు పాటు పడాలని చెప్పారు.సర్వమత సౌభ్రాతృత్వం, విశ్వ కళ్యాణం బోధించే గొప్పతత్వం హిందూ ధర్మంలో ఉందన్నారు. హైందవ ధర్మ పరి రక్షణ కోసం నిరంతరం పాటుపడే ఏకైక నాయకులు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మాత్రమేనని రాష్ట్ర సాధుపరిషత్ అధ్య క్షుడు శ్రీనివాస్ నంద స్వామీజీ అన్నారు. హైందవ ధర్మం క్రమశిక్షణకు మారుపేరు అని ప్రశాంతత పొందేందుకు ప్రతీ ఒక్కరూ ఆలయాలకు వెళ్లాలని చెప్పారు. స్వామీజీలు వైదిక ధర్మాలను, జ్ఞానాన్ని ప్రజలకు పంచుతూ సంస్కృతి, సంప్రదాయా లను పరిరక్షిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసానంద సరస్వతి తెలిపారు. సకల ప్రాణకోటి మూలమైన హైం దర ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. నవభారత్ జంక్షన్‌లో టీడీపీ నాయకులు దుంగ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలోనూ ఎమ్మెల్యేలు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశసేవకు ప్రతిరూపం ఎన్.సి.సి

## - ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేఖ

శ్రీకాకుళం, నవంబర్ 24, మేజర్‌న్యూస్



దేశంలో ప్రతీ విద్యాసంస్థల్లో ఎన్ సిసి ఒక నిర్బంధ భాగం కావాలని.. దేశానికి సేవ చేయాలనే దృఢ సంకల్పంతో చక్కని ఆలోచనతో ప్రతీ ఒక్కరూ విధిగా విద్యార్థి జీవితంలో ఎన్ సి సి లో చేరాలని శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేఖ పిలుపునిచ్చారు. దేశంలో గతంకంటే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో ఎన్ సి సి,. ఎన్ ఎస్ ఎస్ లకు మంచి రోజులు వొచ్చాయని అన్నారు. నేషనల్ క్యాడెట్ కోర్ 76 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ సురేఖ మాట్లాడుతూ.. రేపటి పౌరుల్లో క్రమశిక్షణ సేవాభావం దేశభక్తి.. నాయకత్వ లక్షణాలు పెంపొందిచుకోవడానికి ఎన్ సి సి , ఎన్ ఎస్ ఎస్ లు ఎంతో తోడ్పడతాయని అన్నారు.. ప్రపంచంలో అతిపెద్ద యూనిఫాం ఉన్న యువజనదళముగా ఎన్ సిసి ప్రసిద్ధిగాంచిందని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల సంభవించే సమయంలో.. కరోనా విపత్కర పరిస్థితుల్లో ఎన్ సి సి విద్యార్థులు అందించే సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. అంతకన్నా ముందు ఆర్ట్స్ కళాశాల ఎన్ సి సి విద్యార్థులు ప్రదర్శించిన మాస్ డ్రిల్ తిలకిం చారు.జెండా వందనం స్వీకరించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఎన్ సి సి అధికారి మరియు లెఫ్టినెంట్ కల్నెల్ డాక్టర్ వై. పోలినాయుడు, వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు జి. ఇందిరాప్రసాద్, శాసపు జోగినాయుడు, పీజీ గుప్తాసింహాద్రి వేణుగోపాల్ .. ఎస్.సంజీవరావు జి. లక్ష్మీ.. తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పట్టాలమ్మ తల్లి ఆలయములో సామూహిక సత్యన్నారాయన వ్రతాలు

లక్కవరపుకోట, నవంబర్ 24, మేజర్‌న్యూస్

మండల కేంద్రములోని సంగం వీధిలో గల గ్రామ దేవత శ్రీ పట్టాలమ్మ తల్లి ఆలయములో కార్తీక బహుళ ఏకాదశి పర్వ దినం సందర్బంగా మంగళ వారం సామూహిక సత్యన్నారాయణ వ్రతాలు వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యములో నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు అదే రోజు మాజీ సర్పంచ్ సంగం నాగమణి గోవింద దంపతుల ఆర్ధిక సహకారం తో అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు ఈ పూజలలో పాల్గొన దలచిన వారు శ్రీ హరిశర్మకు లేదా పసుపురెడ్డి లక్ష్మణ రావుల వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

# ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నరసన్నపేట, నవంబర్ 24, మేజర్‌న్యూస్



ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ.యుగంధర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోరు. వాసుదేవరావు, కొన్న శ్రీనివాస రావులు పిలుపు ఇచ్చారు. అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలు శ్రీకాకుళం జిల్లా కేంద్రంగా ఫిబ్రవరి 6,7,8,9 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం . యుగంధర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోరు వాసు, కొన్న శ్రీనివాసరావు లు తెలిపారు. ఆదివారం నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిందని యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. అందరికీ విద్య, వైద్యం, ఉపాధి భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులుగా గుర్తించినా విద్య వ్యాపారంగా మారిందని, వైద్యం అందరికీ అందడం లేదని, చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు దొరకడం లేదని ఆరోపించారు. పోరాటాల పురిటి గడ్డగా నెలకొన్న శ్రీకాకుళం జిల్లాలో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున యువత కదిలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షునిగా అరవింద్, కార్యదర్శిగా సాంబశివరాజు, ఉపాధ్యక్షులుగా కర్ణవీరుడు, ఆమోష్, సహాయ కార్యదర్శులుగా రాము, వాసు, కోశాధికారిగా ఎం . శ్యామ్ లను కమిటీ ఎన్నుకున్నది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు వసంతరావు, క్రాంతి, వెంకటరమణ, హరి, రామారావు,రాజారావు, ఢిల్లీశ్వరరావు, తిరుమల తదితరులు పాల్గొన్నారు.